


KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
మంగళవారం 11 ఆగస్టు 2026 పేజీలు 16

# 'వెల్ఫేర్' టోకరా

" శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఒక ముఖ్య పట్టణం "నాయుడు పేట". చెన్నై వెంకటగిరి, నెల్లూరు, తిరుపతికి ముఖ్యమైన కూడలి నాయుడు పేట. స్వర్ణముఖి నదీ తీరాన్ని చెన్నై - కోల్ కత్తా జాతీయ రహదారి మీద చెన్నై - నెల్లూరు మధ్య నాయుడు పేట మండలం తుమ్మర్రు విలేజ్ ఉన్నది. నూతన రాష్ట్ర ఆవిర్భావంలో భాగంగా ఈ ప్రాంతంలోని మెగా మల్టీ ప్రొడక్ట్ సెజ్ కు ఎన్నో ఇండస్ట్రీస్ రాబోతున్నాయి. నాయుడు పేటకు హౌసింగ్ డిమాండ్ అవసరమవుతుందని చెప్పడానికి ఎంతో కాలం పట్టదు.

## నెల్లూరు జిల్లా నాయుడుపేటలో నయా నయవంచన

- భూమిపై పెట్టిన పెట్టుబడి కొద్దికాలంలోనే పదింతల ఆనందం ఇస్తుందని నమ్మకద్రోహం
- హైవే కు, రైల్వే ట్రాక్ కు ఆనుకుని వెలసిన టౌన్ షిప్
- 100% క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ అంటూ ప్లాట్స్ అడ్డదారిలో అమ్మకం
- అటకెక్కిన అనుమతులు.. కానరాని బఫర్ జోన్లు
- అభివృద్ధికి నోచుకోని లే అవుట్.. కానరాని కనీస సౌకర్యాలు
- ఖాతాదారులకు బలవంతాన ప్లాటులు అమ్మకం
- న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఏజెంట్లు, ఖాతాదారులు వేడుకోలు

(నెల్లూరు - మనసులో మాట)

గ్లాస్, ఎలక్ట్రికల్, స్టీల్, టైర్, లెదర్ ఇంకా మరెన్నో ఇండస్ట్రీస్ నాయుడుపేట ఎస్ఇజెడ్ కు రానున్నాయి. రాష్ట్ర అభివృద్ధి అంతర్జాతీయ స్థాయిని దాటుతుంది. రోజురోజుకూ పెరిగే భూమి విలువతో మీరు భూమిపై పెట్టిన పెట్టుబడి పదింతలు ఆనందాన్ని ఇస్తుంది. హైవే ను ఆనుకుని వెల్ఫేర్ టౌన్ షిప్ నాయుడుపేటలో వెలసింది. నేడే మీ ప్లాటును బుక్ చేసుకోండి. వెల్ఫేర్ టౌన్ షిప్ కు అతి దగ్గరగా మార్కెట్, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ ఉన్నాయి. 40 నిమిషాల్లో తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు చేరుకోవచ్చు. 2 గంటల్లో మెట్రో సిటీ చెన్నైకు, 30 నిమిషాల్లో శ్రీకాళహస్తి దేవాలయానికి వెళ్లవచ్చు. 45 కి.మీ. కృష్ణపట్నం పోర్ట్, 30 కి.మీ.లలో గూడూరు రైల్వే స్టేషన్ ఉన్నాయి. డి.టి.పి.సి. నామ్స్ ప్రకారం లే అవుట్ నిర్మాణం, 40 33 అడుగుల అంతర్గత రోడ్, విద్యుత్ లైన్లు, లే అవుట్ చుట్టూ ఫెన్సింగ్, ఆకర్షణీయమైన ట్రీ గార్డ్స్, ఎవెన్యూ ప్లానిటేషన్, పూర్తి వాస్తు తక్షణ నివాసానికి ..మిగతా 16లో




## వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి
# అత్యంత విషాదకరం...

- ప్రియాంక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం
- మంత్రి రామానాయుడు
- మంత్రి కందుల దుర్గేష్‌లు వెల్లడి
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 10

వైద్య విద్యార్థిని ప్రియాంక దుర్మరణం అత్యంత విషాదకరమని ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ విషాద ..మిగతా 16లో

## ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

- ఎయిడ్స్ నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు
- హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు యువత విద్యార్థులు ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

16



## జిల్లాలో దోమల నియంత్రణకు పటిష్ట చర్యలు



8

## అంబరానంటిన బోనాల సంబురాలు




- **బోనాలతో సందడి చేసిన విద్యార్థులు**
- **అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు**

**ఎటపాక(మనసులో మాట ), ఆగస్టు 10:**

పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో సోమవారం ప్రత్యేక బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయు అమ్మవారికి బోనాలు సమర్పించారు. డీజే శబ్దాలతో సందడి చేశారు దీంతో పాఠశాల పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశ నుంచి విద్యార్థుల్లో చదువుతో పాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ వేడుకలు ప్రాచీన పరిస్తితులను విశద పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మల్లిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బుట్టాయగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు



- **భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**ఎటపాక(మనసులో మాట )ఆగస్టు 10:**

పవిత్ర సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఎటపాక మండలం

బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయంలో భక్తులు ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు గొట్టు పూల్ల కృష్ణమాచార్యులు చార్యులు పూజలు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపాక గ్రామానికి చెందిన గద్దల ప్రసాద్ కీర్తి దంపతులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సోమవారం నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. పర్వదినం సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# వైనతేయ నదిపై బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి:ఎమ్మెల్యే గిడ్డి



**పి గన్నవరం ఆగష్టు 10 (మనసులోమాట )**

పి. గన్నవరం మండలం ఉడుముడిలంక సమీపంలో వైనతేయ నదిపై నిర్మాణంలో ఉన్న నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ ENC బాలు నాయక్ తొ కలిసి పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్య నారాయణ సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు వీలైనంత త్వరగా బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఉడుముడిలంకకు సంబంధించి 49/2 నుంచి T02 రోడ్డు మార్గంలో వైనతేయ నదిపై నిర్మిస్తున్న ఈ హై లెవెల్ బ్రిడ్జి 320 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్నారు. ప్రధాన బ్రిడ్జిని 32.40 మీటర్ల స్పాన్‌తో 10 వెంట్లుగా నిర్మిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణంతో పాటు మైనర్ బ్రిడ్జి, బాక్స్ కల్వర్టులు, అప్రోచ్ రోడ్లు, రక్షణ గోడలు, రోడ్డు భద్రతా నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బూరుగులంక, జి. పెదపూడిలంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక గ్రామాలకు చెందిన సుమారు 3,825 మంది ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, ఆయా గ్రామాల ప్రజలకు ఏడాది పొడవునా మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రస్తుతం మైనర్ బ్రిడ్జి సూపర్‌స్ట్రక్చర్ స్థాయి వరకు పనులు పూర్తయ్యాయి. 90 మీటర్ల ర్యాంప్‌లో 35 మీటర్ల మేర పనులు పూర్తికాగా, మిగిలిన 55 మీటర్ల పనులను కాల్వల మూసివేత సమయంలో చేపట్టనున్నారు. A1 వైపు మూడు బాక్స్ కల్వర్టుల నిర్మాణం సూపర్‌స్ట్రక్చర్ స్థాయి వరకు పూర్తయింది. అలాగే 245 మీటర్ల అప్రోచ్ రోడ్డులో 140 మీటర్ల మేర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేయడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సహకరించారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తున్నందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా పి. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా ఈ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తూ, నిధులు మరియు అనుమతుల విషయంలో చొరవ చూపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల చిరకాల అవసరంగా ఉన్న ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, అత్యవసర సేవలకు కూడా ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే మార్చి నెల నాటికి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ జూనియర్ అసిస్టెంట్ ఇంట్లో వ్యభిచార దందా!

- **ప్రభుత్వ ఉద్యోగినేనా**
- **అని విస్మయం వ్యక్తం చేస్తున్న అధికారులు**

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు10**

కాకినాడ రూరల్ మండలం వాకలాపూడి గ్రామంలో నడుస్తున్న ఓ రహస్య దందాపై సర్పవరం పోలీసులు ఈనెల 1 వ తేది న దాడి చేయగా, ఆర్ అండ్ బీ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినే ఇందులో సూత్రధారిగా బయట పడింది. ఈ విషయం తెలిసి అధికార వర్గాలే నోరెళ్ల బెట్టాయి.అసలు విషయం బయట పడుతున్న రహస్యం లు గురించి చూద్దాం కాకినాడ లోని మధురాపురం, వాకలాపూడి గ్రామంలోని డోర్ నెంబర్ 467/3 అద్దె ఇంటిపై చాలా రోజులుగా అనుమానం ఉంది. బయటకు మామూలు ఇంటిలానే కనిపించినా, లోపల నడుస్తున్నది మాత్రం వేరే వ్యవహారమని విశ్వసనీయ సమాచారం అందటంతో సర్పవరం సీఐ చాళుమూరి ప్రకాష్ రంగంలోకి దిగారు. మధ్యవర్తులు, సిబ్బందిని వెంటబెట్టుకుని ఈనెల 1 వ తేదిన మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఆ ఇంటిపై అనుకోకుండా దాడి చేశారు. లోపలికి వెళ్లేసరికి అసలు గుట్టు రట్టైంది. రేపూరు గ్రామానికి చెందిన ఒక ప్రభుత్వం ఉద్యగిని జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన కరణం నాగేంద్రబాబు అలియాస్ వంశీ (25) అనే వ్యక్తి తో కలసి ఈ ఇద్దరూ ఆ ఇంటిని వ్యభిచార అడ్డాగా మార్చేసినట్టు తేలింది . తెలంగాణ నుంచి తీసుకొచ్చిన 32 ఏళ్ల మహిళను బాధితురాలిగా గుర్తించి పోలీసులు రక్షించగా, ముగ్గురు కస్టమర్లు కూడా చేతికి చిక్కారు.

విచారణలో ఇద్దరు నిందితులు నోరు జారారు. ఇంటిని తామే అద్దెకు తీసుకున్నామని, ఒంగోలుకు చెందిన కుంచల అంకమరావు అలియాస్ శ్రీనివాస్ సాయంతో వ్యభిచారం నడుపుతున్నామని పోలీసుల ముందు ఒప్పుకున్నారు. మహిళలను వలలో వేసి తెచ్చే పనిలో ఉన్న అంకమరావు మాత్రం పోలీసుల కళ్లుగప్పి ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు. సంఘటనా స్థలంలో మూడు సెల్‌ఫోన్లు, రూ.1,000 నగదు, కండోమ్ ప్యాకెట్లు దొరికాయి. సర్పవరం పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ అనేక కేసులు నమోదు చేసారు. అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ప్రధాన నిందితురాలు మామూలు మనిషేమీ కాదు, కాకినాడలోని రోడ్లు భవనాల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గాపని చేస్తూ ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్నారు.

ఉద్యోగి ఇది అని తెలియగానే సర్పవరం సీఐ చాళుమూరి ప్రకాష్ ఆలస్యం చేయలేదు. ఆగస్టు 2వ తేదినే ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు లేఖ రాశారు. ఎఫ్ఐఆర్ ప్రతిని జతచేసి, సర్వీసు నిబంధనల ప్రకారం తగిన శాఖాపరమైన చర్య తీసుకోవాలని ఆయన్ని కోరారు. కానీ ఈ లేఖ ఈఈ కార్యాలయానికి చేరేసరికే ఎనిమిది రోజులు గడిచిపోయి ఈనెల 10 వ తేది కూడా ముగిసింది. ఇంత సున్నితమైన అంశంపై కూడా ఫైలు కదలడానికి ఇన్ని రోజులా అన్న ప్రశ్న ఇప్పుడు అందరి నోళ్లలో నానుతోంది.

ఇలాంటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిపై ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనలు 1991లోని నిబంధన 8 ప్రకారం సస్పెన్షన్ వేటు వేయాలన్నది స్పష్టగా ఉన్న,అయితే 48 గంటల లోపే స్టేషన్ బెయిల్ రావడంతో ఆటోమేటిక్‌గా వర్తించే 'డీమ్డ్ సస్పెన్షన్' నిబంధన ఆమెకు వర్తించక పోవచ్చు. కానీ కేసు దర్యాప్తులో ఉన్నందున, తనంతట తానే విచక్షణాధికారంతో సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చే అధికారం ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ కి ఉందని న్యాయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఇంత సీరియస్ కేసులో నిందితురాలు ఇంకా విధుల్లో కొనసాగుతుండటం ఎంత వరకు కరెక్ట్. ఈ ప్రశ్న కి ఈఈ, ఎస్ ఈ నే సమాధానం చెప్పాలి. ఈ కేసు దర్యాప్తు దశలోనే ఉంది. నిందితులపై ఆరోపణలు కోర్టులోనే రుజువు కావాలని, తుది తీర్పు అక్కడే వెలువడుతుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కానీ సర్కారు కొలువులో ఉంటూ ఇలాంటి దందాలు నడిపే వారిపై ప్రభుత్వం శాఖలు ఎంత వేగంగా స్పందిస్తాయన్న విషయం ఈ కేసులో అర్థం అవుతుందని పలువురు ఆక్షేపిస్తున్నారు.

# ప్రకృతితో సహజీవనం చేసే ఆదివాసీలు

- జనసేన నాయకుడు బొలిశెట్టి రాజేష్
- మెట్ట ఉప్పరగూడెంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) ఆగస్టు 10 :**

తొలి నుంచి ప్రకృతితో సహజీవనం చేసేవారు ఆదివాసీలు అని జనసేన నియోజవర్గ నాయకుడు బొలిశెట్టి రాజేష్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం మెట్ట ఉప్పరగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల కనుగుణంగా ఆదివాసీలు విద్యావంతులు కావాలన్నారు. తద్వారానే అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఎస్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కట్టుబడి ఉన్నారన్నారు. తాడేపల్లిగూడెంలో కూడా ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు సింగం సుబ్బారావు మాట్లాడుతూ ద్రోణాచార్యుడి విగ్రహాన్ని గురువుగా చేసుకొని విలువిద్య నేర్చుకున్న మహనీయుడు ఏకలవ్యుడని కొనియాడారు. ఏడు బాణాలను ఒకేసారి సంధించగల నిపుణతను సాధించారన్నారు. గురుదక్షిణగా తన బొటన వేలును సమర్పించిన శిష్యుడు ఏకలవ్యుడని కీర్తించారు. కుల మతాలకతీతంగా అందరిని అక్కున చేర్చుకునే వ్యక్తి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని పేర్కొన్నారు. మెట్ట ఉప్పరగూడెంలో పలు రోడ్లను ఆయన మంజూరు చేశారన్నారు. ఆయనకు ఎస్టీ సామాజిక వర్గం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాడపల్లి సుబ్బరాజు, చాపల రమేష్, మద్దాల మణికుమార్, కొనకళ్ల హరినాథ్, నీలపాల దినేష్, సింగం త్రిమూర్తులు, దుర్గ, గ్రామస్తులు పాల్గొన్నారు.





# మహిళా వైద్యులపై దాడులను అరికట్టాలి

- డాక్టర్ టి. భార్గవిరెడ్డి

**కాజులూరు, మనసులో మాట ఆగస్టు 10**



మహిళా వైద్యులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కిరికిస్తాన్‌లోని రష్యా కె.ఎస్.ఆర్. యూనివర్సిటీలో ఎంబీబీఎస్, ఎండీ జనరల్ మెడిసిన్ చదువుతున్న విద్యార్థిని డాక్టర్ టి. భార్గవిరెడ్డి కోరారు. ఇటీవల సెలవులపై స్వగ్రామమైన గొల్లపాలెం వచ్చిన ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాజమహేంద్రవరంలో పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక హత్యకు గురైన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారని, గతంలో వైద్యుల పట్ల ప్రజల్లో ఎంతో గౌరవాభిమానాలు ఉండేవని గుర్తుచేశారు. అయితే ఇటీవలి కాలంలో మహిళా వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. మహిళల భద్రతకు సంబంధించి గతంలో అమలులో ఉన్న 'దిశ' యాప్ వంటి భద్రతా చర్యలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాలని ఆమె కోరారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను ప్రభుత్వం మారినప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల రక్షణకు మరింత పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, అత్యవసర సమయాల్లో తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక మృతికి కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ భార్గవిరెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆమె కోరారు. మహిళా వైద్యులు భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వహించే సురక్షిత వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

# యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం

**రంపచోడవరం( మనసులో మాట) ఆగస్టు 10**

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల గ్రామంలో యు టీ ఫ్ 52 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటలకు మండల సీనియర్ కార్యకర్త జిల్లా ఆడిటర్ మంగరాజు యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... (యూ టీ ఫ్ )1974,ఆగస్టు,10 వ తేదీన ఆవిర్భవించిందని అప్పటనుండి ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,కర్షకుల సమస్యల గురించి అలుపెరగని పోరాటం చేసి ఎన్నో విజయాలను సాధించిందని ఈ పోరాటాలలో ఎంతోమంది అమరచేవులు పాల్గొన్నారు అని ఇందుమూలంగా గుర్తు చేశారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు మనం ఎప్పుడు నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉండాలని, మన సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కరించబడతాయని ఇందుమూలంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు టీ ఫ్ మండల శాఖ సభ్యులు ప్రధాన కార్యదర్శి రాఘవులు, వైస్ ప్రెసిడెంట్ రమణమ్మ,బాలరాజు చిన్నారావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.






# వైసీపీ డ్రామాలను నిరుద్యోగులు నమ్మరు

- జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు మండిపాటు

**అమలాపురం(మనసులోమాట ఆగస్టు 10:**

గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడి, ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించని వైసీపీ నాయకులు.. నేడు అమలాపురంలో డీఎస్సీ పేరుతో ర్యాలీలు, నాలుగు రోజులుగా దీక్షలు చేయడం విడ్డూరంగా ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు.

**సిగ్గుచేటు రాజకీయాలు:**

అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని దీక్షలు, ర్యాలీలు చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కలలను నెరవేరుస్తూ 'మెగా డీఎస్సీ' ఫైల్‌పైనే మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు. రాజకీయ ఉనికి కోసమే ఆర్నెళ్ల నాటకాలు,ఐదేళ్ళ యువతను రోడ్డున పడేసి, ఇప్పుడు అధికారం కోల్పోయాక నిరుద్యోగులపై నకిలీ ప్రేమ ఒలకబోస్తూ అమలాపురంలో నాలుగు రోజులుగా నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ద్వారా వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు వేగవంతం చేసిందని, వైకాపా నాయకుల అసత్య ప్రచారాలను యువత, అభ్యర్థులు ఎవరూ నమ్మరని తేల్చిచెప్పారు. ఐదేళ్లు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల పొట్టకొట్టిన వైకాపా నాయకులకు ఈ రోజు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అమలాపురంలో వారు చేస్తున్న దీక్షలు, ర్యాలీలు కేవలం రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి ఆడుతున్న డ్రామాలు మాత్రమే నని గంధం పల్లంరాజు ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు పేర్లతో నిరుద్యోగులను మోసం చేసయగా కూటమి ప్రభుత్వంలో రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీ చేయడానికి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని నిరుద్యోగ యువత గమనిస్తుందని కేవలం వైసీపీ డ్రామాలను చదువుకున్న నిరుద్యోగులంతా ఉద్యోగులంతా ఎండ కడతున్నారని ఈ సంగతి వారి గ్రహించడం లేదని గత ఎన్నికల్లో 11 సీట్లు కే ప్రజలు వారిని పరిమితం చేయగా ఈసారి ఎన్నికల్లో సింగిల్ డిజిట్ లోనే ప్రజలు ఉంచుతారని పల్లంరాజు ఘాటుగా హెచ్చరించారు.



# సామర్లకోటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ

- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన దొరబాబు

**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 10;**

కాకినాడ జిల్లా సామర్లకోటలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. డీఎస్సీపై సిబిఐ విచారణ చేపట్టాలని, యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుతూ సామర్లకోట ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా విద్యార్థులు పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొనడంతో సామర్లకోట జన సంద్రంగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారీ ర్యాలీతో సుమారు రెండు గంటల పాటు ప్రజలు ప్రయాణికులు ట్రాఫిక్ లో చిక్కుకున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దొరబాబు ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పేరుతో ఆర్భాటాలు సృష్టించడం మినహా నిరుద్యోగులకు నేటికీ నిరుద్యోగ భృతిని అందించలేదని, డీఎస్సీ పేరుతో క్రీడాకోట పేరుతో అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు ఉద్యోగాలు కల్పించాలని దొరబాబు సంచలన ఆరోపణలు చేశారు.



పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ పథకాలలో కూడా పూర్తిగా కూటమి ప్రభుత్వం, చంద్రబాబు విఫలమైనట్లు దొరబాబు ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘనవిజయం అందించడం, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని దొరబాబు తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన వెంటనే ఆయా నేతలు, అధికారుల పై చర్యలు చేపట్టడం ఖాయమని దొరబాబు అన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలకు జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తారని దొరబాబు తెలిపారు. రైల్వే స్టేషన్ సెంటర్ వద్ద జరిగిన సమావేశంలో దొరబాబు ప్రసంగానికి విద్యార్థులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు జాన్ మోజేష్, నెక్కంటి సాయిప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ, సామర్లకోట టౌన్ అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, రూరల్ అధ్యక్షుడు తలారి దొరబాబు, సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, నేతలు షేపెని సురేష్, చిట్టిమాని శ్రీనివాసరావు, ఇరుసు మల్ల సాయి సత్యనారాయణ మేడపాడు రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు





# డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- రావులపాలెం నుండి కొత్తపేట వరకు మోటర్ సైకిల్ ర్యాలీ
- విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి

**కొత్తపేట (మనసులో మాట )ఆగస్టు 10**

డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెం డిగ్రీ కాలేజ్ నుంచి కొత్తపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు




పాటి శివకుమార్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత ఈ ర్యాలీలో పాల్గొని డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కొత్తపేట చేరుకున్న నాయకులు, కార్యకర్తలు కొత్తపేట సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# దమ్ముంటే ఎమ్మెల్యే చర్చకు రావాలి

- దొరబాబు సవాల్

**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 10;**


దమ్ముంటే పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే తనయుడు రంగనాగు బహిరంగ చర్చకు కు సిద్ధం కావాలని పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు సవాల్ విసిరారు. సమలకోట రైల్వే స్టేషన్ వద్ద సోమవారం జరిగిన బహిరంగ సభలో దొరబాబు మాట్లాడుతూ అండతో అతని కుమారుడు రంగనాగు తీవ్ర అవినీతి ఆరోపణలకు అక్రమాలకు పాల్పడుతున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. ఎక్కడైనా ఎప్పుడైనా చర్చకు సిద్ధమని, అవినీతిని నిరూపిస్తామని దొరబాబు సవాలు విసిరారు. అక్రమ భూ బాగోతం, మైనర్ బాలిక అత్యాచార ఘటనలో సొమ్ము స్వాహా పైన చర్చకు సిద్ధం కావాలని దొరబాబు చేశాడు. ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్పపై, కూటమి నేతలపై దొరబాబు పలు అవినీతి ఆరోపణలు చేయటం, పార్టీ నేతలు కార్యకర్తలు కేరింతలు కొట్టారు. అవినీతిపై చేస్తున్న సవాల్ ను ఎమ్మెల్యే చినరాజప్ప స్వీకరించాలని దొరబాబు కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు జాన్ మోజేష్, ఆవాల లక్ష్మీనారాయణ, నెక్కంటి సాయి ప్రసాద్, పాగా సురేష్ కుమార్, ఇరుసు మల్ల సాయి సత్యనారాయణ, షేపెని సురేష్, సామర్లకోట ఎంపీపీ సత్తిబాబు, మహిళా నేత షేపెని రూపా దేవి, చిట్టిమాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు




# పంచారామ క్షేత్రంలో ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**సామర్లకోట ( మనసులో మాట ) ఆగస్టు 10;**

సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆగస్టు 11 మంగళవారం శాకంబరీ ఉత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో బళ్ల నేలకంఠం సోమవారం తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప, చైర్మన్ కంటే జగదీష్ మోహన్, పాలకవర్గం



ఆధ్వర్యంలో బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి వారికి విశేష పూజలు శాఖంబరి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక కళ్యాణార్థం శాఖంబరి ఉత్సవాలను నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు స్వామిని దర్శించి తరించాలని నీలకంఠం కోరారు. ఆలయ ప్రాంగణంలో సేవా సంఘం సభ్యులు భక్తులు శాకంబరీ ఏర్పాట్లు చేపట్టారు.





# పేదరికం చదువుకు ఆటంకం కాకూడదు

- 11 మంది పేద విద్యార్థులకు సూర్య పీఠం ట్రస్టు ఆర్థిక సహాయం

**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 10 :**

పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో 11 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ఒక్కో విద్యార్థికి రూ.5,000 చొప్పున చెక్కులను ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పువ్వల సూర్యమోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్, ట్రస్టీ తోట సాయిబాబు మాట్లాడుతూ చదువు ద్వారా చక్కటి జ్ఞానం, సంస్కారం అలవడి, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్యకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కాకూడదన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సూర్య పీఠం ట్రస్టు తన వంతు సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కింతల రాజా, దోసపాటి సుబ్బారావు, కొత్తపల్లి సత్యనారాయణ, కొరిపిల్లి అప్పలస్వామి, పిల్లంగోరు పాపారావు, నంగినీడి రాంబాబు, చిటికెల పాండు, దేవిశెట్టి చక్కరావు, మార్నీడి రంగబాబు, సుంకర త్రిమూర్తులు, సిద్ధా వాసు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

- వద్దిపర్రులో జరిగిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం
- రూ.65 లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట (మనసులో మాట) ఆగస్టు 10**

గ్రామంలో రెండేళ్లలో జరిగిన పనులను వివరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నరు. సోమవారం ఆత్రేయపురం మండలం వద్దిపర్రులో రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం 2 పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలితే కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గత





రెండేళ్లలో ఒక్క వద్దిపర్రు గ్రామంలోనే సంక్షేమ పథకాల అమలుతో పాటు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద గ్రామంలోని రైతులకు రూ.68.04 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు 12 మంది ఉంటే వారికి రూ.1.80 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. మారిశెట్టివారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బీటీ రోడ్డు రూ.40 లక్షలతో పూర్తి చేశామన్నారు. రూ.50 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రజకపేట వరకు బీటీ రోడ్డును నిర్మించామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. పంచాయతీ నుంచి ఏటిగట్టు వరకు రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించామన్నారు. రూ.1.90 లక్షలతో చేతిపంపుల ఏర్పాటు జరిగిందన్నారు. రూ.65 లక్షలతో వాటర్ ట్యాంకు పూర్తి చేశామన్నారు. అంతర్గత సీసీ రోడ్లు రూ.5 లక్షలతో పూర్తి చేసామన్నారు. డ్రైనేజీలు సైతం రూ.15 లక్షలతో నిర్మించామన్నారు. గోకులాలు సైతం నిర్మించామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సైతం నిధులు గ్రామంలో ఎక్కువ మందికి అందజేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్కరు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి పొందిన వాళ్లు లేరన్నారు. రూ. 35 లక్షలతో ధవళేశ్వరం బ్యారేజీ పై రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. బ్యారేజ్ ఉనికే కోల్పోయే స్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకొస్తే, కూటమి ప్రభుత్వంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చి గేట్ల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. వద్దిపర్రు మెయిన్ రోడ్ సిమెంట్ రోడ్డు గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూసం పూడి రామకృష్ణంరాజు, జజ్జవరపు హరి, పాలంకి రవిచంద్ర, టిడిపి కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మండపేట విద్యార్థిని ఎంపిక

**మండపేట (మనసులో మాట ) ఆగస్టు 10**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని జిల్లెళ్ళ వినీల ప్రియదర్శిని ఎంపికైంది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి. శ్రీనివాసరావు వివరాలు తెలిపారు. రాజమహేంద్రవరంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి రన్నింగ్ పోటీలో వినీల ప్రియదర్శిని ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈనెల 29వ తేదీన తిరుపతిలోని వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ రన్నింగ్ పోటీల్లో ఆమె పాల్గొంటుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్, అధ్యాపకులు డాక్టర్ నెహ్రూ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు వినీల ప్రియదర్శిని అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# నీకు ఏ అర్హత ఉంది ?

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) ఆగస్టు 10 :**

మాజీ సీఎం జగన్ ను విమర్శించే అర్హత నీకు లేదంటూ తాడేపల్లిగూడెం వైసీపీ నేత రఘురాం చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కౌన్సిలర్ గా కూడా పనిచేయని వ్యక్తి తనను ఎలా విమర్శిస్తారని నిలదీశారు. సోమవారం పెంటపాడు మండలం పడమరవిప్పర్రు గ్రామంలో మీ భూమి మీ హక్కు, ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ డీవీస్‌లో అక్రమాలు జరిగాయంటూ మాజీ సీఎం జగన్ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, 14 నెలల తర్వాత డీవీస్ గుర్తొచ్చిందా ? అని ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని రోడ్డెక్కి మాట్లాడుతున్నారని నిలదీశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నందుకు రాజీనామా చేయాలా ? అని ప్రశ్నించారు. పడమర విప్పర్రు గ్రామంలో 94.73% పట్టాదారు పాసు పుస్తకాలు





అందజేశామన్నారు. గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ పడమర విప్పర్రు గ్రామానికి ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సీసీ రోడ్లు, జల్ జీవన్ మిషన్ నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ఆయనకు అండగా ఉండాలని కోరారు. గ్రామంలో రోడ్డు నిర్మాణానికి రూ. 10లక్షలు మండల పరిషత్ నుంచి మంజూరు చేస్తామన్నారు. జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబి మాట్లాడుతూ ఎమ్మెల్యేల్లో రెండవ స్థానంలో బొలిశెట్టి శ్రీనివాస్ నిలిచారన్నారు. 55మంది దివ్యాంగులకు రూ.3వేలు చొప్పున గత నాలుగు నెలలుగా అందజేస్తున్నారన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఈనాం భూములకు పట్టాలు అందించారన్నారు. మారంపల్లి గ్రామానికి రోడ్డు నిర్మించారని తెలిపారు. భవిష్యత్ లోనూ ఎమ్మెల్యేగా బొలిశెట్టి శ్రీనివాస్ గెలిపించుకోవాలని కోరారు. జనసేన నాయకుడు పసల కొండ మాట్లాడుతూ డీవీస్‌పై వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డీ రఘురాం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని, తాము చర్చకు సిద్ధమని, మీరు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి శోభన్, బీజేపీ నేత తాతాజీ, నాయకులు పసల చంటి, పసల శ్రీకృష్ణ, పసుమర్తి రామ్ లక్ష్మణ్, పసల అచ్యుతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించి, భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- **జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్**

**అమలాపురం (మనసులోమాట) ఆగష్టు10:**

విద్యార్థులు విద్యలో మరింత ఉన్నతంగా రాణించి, భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్. సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో 590కు పైగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు కలెక్టరు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 590కు పైగా మార్కులతో ప్రతిభను చాటిన విద్యార్థులతో పదో తరగతి తరువాత ఏ విధమైన కోర్సులను ఎంచుకున్నారో అనే విషయాలపై విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .విద్యార్థులు పోటీతత్వం లో ఇంజనీరింగ్, నీట్, యు పి ఎస్ సి,





ఐఐటి, పరీక్షలలో డిజిటల్ సాంకేతికతను వినియోగించుకుంటూ విద్య నాణ్యత ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించను వ్యి.చిన విద్యార్థులను అభినందిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ పోటీతత్వం, స్ఫూర్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో 590కు పైగా పదో తరగతి ప్రతిభను కనబరిచిన 16మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహం చెక్కులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్షాల ఆందోళన

**నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 10:**

నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో రైతు, వ్యవసాయ కార్మిక, కర్షక సంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేసే లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ఏడాదికి 210 రోజులు కొనసాగించాలని, పని దినాలలో వేతనం 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలలో రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. పంటలు పండక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని పంటల భీమా చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేయడం తగదన్నారు. వరి పంట వెయ్యవద్దని చెబుతున్న అధికారులే ఈక్రాప్ నమోదు చేయమని చెప్పటం ప్రభుత్వ దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ప్రక్రియను నిలిపివేయాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు సబ్సిడీలు ఇవ్వడం దేశ సంపదను దోచిపెట్టడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘ రాష్ట్ర నాయకులు వై కేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అమెరికా వాణిజ్య కంపెనీలకు తాకట్టు పెట్టడం ఈ దేశ సార్వభౌమా అధికారాన్ని తాకట్టు పెట్టడమే అని విమర్శించారు. రైతులు సమైక్య శక్తిగా పోరాడితే సాధించలేనిది ఏమీ లేదని సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎన్ ఆర్ హనుమాన్లు,సిపిఐ ఎంఎల్ నాయకులు దుర్గం పుల్లారావు, ఐఎఫ్టియు నాయకులు దేవుడు తదితరులు పాల్గొన్నారు.




# పిజిఆర్ఎస్‌లో 254 అర్జీల స్వీకరణ

**అమలాపురం(మనసులోమాట) ఆగస్టు 10:**

అర్జీదారుల అర్జీలను పూర్తి పారదర్శకంగా నాణ్యత ప్రమాణాలతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవనం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 254 ప్రజా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ శాఖలైన రెవిన్యూ,ఇరిగేషన్, హోమ్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయితీ, డిఆర్డిఏ, సివిల్ సప్లై, లీగల్ సెల్ నుండి భూ సంబంధిత సమస్యలు, రీ సర్వే ఇళ్ల స్థలాలు, ల్యాండ్ మరియు సివిల్, ఎఫ్‌లైన్, మ్యుటేషన్స్, ఎంకరోచ్మెంట్స్ నుండి వచ్చే సమస్యలను పిజిఆర్ఎస్ నుండి ప్రజా వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికలో అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా అధికారులు సత్వరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు అర్జీదారులకి సరైన సమాచారం అందించాలని, ఆ సమస్యపై పూర్తి ఎంక్వయిరీ చేసి ఎండార్స్మెంట్ రూపంలో అందించాలని, సమస్య పరిష్కారం అవుతుందా లేదా అనే విషయంపై



అర్జీదారునికి పూర్తి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలియజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిపై సత్వరమైన చర్యలు కలెక్టర్ తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం సేవలు పొందిన ఫిర్యాదారులు ఫీడ్ బ్యాక్ సిటిజన్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయవచ్చునని అన్నారు. అదేవిధంగా 1100 టోల్ ఫ్రీ నెంబర్, meekosam.ap. gov.in ద్వారా ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 ద్వారా 300 పైగా సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ వో వి సుబ్బారావు, డిప్యూటీ కలెక్టర్ డి. అచ్యుత కుమారి, డి ఆర్ డి ఏ పి.డి డి. రాంబాబు సమగ్ర శిక్ష పిడి జి. మమ్మీ, డ్వామా పిడి జి.ఎస్ రామగోపాల్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిని వి విజయలక్ష్మి, డి ఎల్ డి ఓ అమలాపురం పి విజయ భాస్కర్, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజోలులో ఘనంగా యుటిఎఫ్ 52వ వార్షికోత్సవ వేడుకలు

**రాజోలు(మనసులోమాట)ఆగష్టు 10:**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( యుటిఎఫ్ ) 52వ వార్షికోత్సవ వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో మండల వనరుల కేంద్రం వద్ద సోమవారం ఘనంగా జరిగాయి. సీనియర్ కామ్రేడ్స్ సి.హెచ్.దుర్గా ప్రసాద్, మోటూరి సుబ్బారావు, నగరం పుల్లయ్యలు సంయుక్తం గాయుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, పెండింగ్ ఐదు డిఏలు చెల్లించాలని, పిఆర్సి కమిషన్ చైర్మన్ ను నియమించాలని, రిపోర్టు వచ్చేలోపు ఐ.ఆర్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కడలి శ్రీదేవి, మండల గౌరవ అధ్యక్షులు రేఖపల్లి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కె. రాజబాబు, మండల సహా అధ్యక్షులు అప్పారి దుర్గా ప్రసాద్, కె.వి.ఎస్.ఎన్. బాబు, కె.ఎన్.వి సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, బూడిద ఎన్.కె.ఎస్.మూర్తి, కె. ఫణీంద్ర సోమాని కృష్ణ, గుడిమెల్లంక విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సార్వా వరికి ఎల్‌నీనో ప్రభావం.. ప్రకృతి వ్యవసాయంతో ఎదుర్కోవాలి

- **రైతులకు అధికారుల సూచన.. 'రైతన్న మీకోసం' శిక్షణలో అవగాహన**

**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 10 :**

సార్వా వరి పంటపై ఎల్‌నీనో ప్రభావాన్ని తట్టుకునేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. గోకవరం మండలం రంపయర్రంపాలెం రైతు భరోసా కేంద్రంలో 'రైతన్న మీకోసం' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు, పంటల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. డీపీఎం తాతారావు మాట్లాడుతూ యూరియాకు ప్రత్యామ్నాయంగా గోల్డెన్ బయో, ఘన జీవామృతం, ద్రవ జీవామృతాలను వినియోగించాలని సూచించారు. రసాయనిక మందులకు బదులుగా వేపపిండి, అగ్ని అస్త్రం, తూటికాడ ద్రావణాలను ఇంగువతో కలిపి వినియోగించాలన్నారు. వరి పంట బెట్టును తట్టుకునేలా పేడ, మూత్రం, ఇంగువ ద్రావణంతో పాటు ప్రతి 20 రోజులకు ఒకసారి ద్రవ జీవామృతాన్ని పంటకు అందించాలని తెలిపారు. విత్తన గుళికలను ఉపయోగించడంతో పాటు గొర్రు ద్వారా అపరాలు, బోర్డర్ క్రాప్‌గా జొన్నలను సాగు చేయాలని సూచించారు. వరి పంటలో కలుపు నివారణకు నూకలు చల్లే విధానాన్ని వివరించారు. వ్యవసాయ శాఖ కమిషనరేట్ డీడీఏ అడ్డాల పార్వతి మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావంతో చీడపీడలు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఏడీఏ దేవరకొండ శ్రీనివాసరావు పంటల వికేంద్రీకరణ, ఈక్రాపింగ్, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, ఇతర శాస్త్రవేత్తలు వరిలో ఆకునల్లి, ఎండాకు, కాండం కుళ్లు తెగుళ్ల నివారణతో పాటు నీటి యాజమాన్యం పై పలు జాగ్రత్తలను వివరించారు. రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.





కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి. రాజరాజేశ్వరి, శాస్త్రవేత్తలు డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, ప్రవీణ, అప్పారావు, నీటి సంఘం చైర్మన్ ఉంగరాల రాము, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వీఏఏలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



## మమ్మల్ని... మా ఊరిని గుర్తించండి

**నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 10:**

నూజివీడు మండలం తుక్కులూరు గ్రామపంచాయతీ శివారులోని దంతుల వారి గూడెం గ్రామాన్ని, గ్రామంలో నివసించే వారిని గుర్తించాలని ఆ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. ఈ మేరకు నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా దంతుల వారి గూడెం గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామం ఏర్పడి వందేళ్లు పూర్తయిందని, అయినా కనీస సౌకర్యాలకు నోచుకోలేదని వాపోయారు. తమ గ్రామానికి సమీపంలో ఉన్న పోతు రెడ్డిపల్లి, తుక్కులూరు, నూజివీడు పట్టణం ప్రాంతాలకు వచ్చేందుకు దారి సౌకర్యం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పెద్ద పెద్ద గుంతలతో నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నాం అన్నారు. అత్యవసర సమయంలో గర్భిణీలను, వృద్ధులను ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు అంబులెన్సులు సైతం తమ గ్రామంలోనికి వచ్చే పరిస్థితి లేదన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడిచినా ఓ దళిత గ్రామం ఇప్పటికీ కనీస అవసరాలకు దూరంగా జీవిస్తోందంటే అధికారులకు కనికరం లేదా అని ప్రశ్నించారు. తమ చిన్నారుల చదువు కోసం పక్క ఊళ్లకు వెళ్లక తప్పడం లేదని వాపోయారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే తాము... పంటలను పట్టణానికి ఎలా తీసుకువెళ్లాలో తెలియక సతమతమవుతున్నట్లు వివరించారు. తమ గ్రామ సమీపంలో గత ఏడాది వచ్చిన వరదల్లో ఓ విద్యార్థిని కొట్టుకుపోయి మృతి చెందిన సమయంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి స్వయంగా వచ్చే పరిశీలించి వాస్తవాలను తెలుసుకున్నట్లు చెప్పారు. అదే సమయంలో రోడ్డు నిర్మాణానికి 78 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది తెలుసుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి చొరవతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 2.78 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు.



అదే సమయంలో పంచాయితీ రాజ్ శాఖకు చెందిన అధికారులు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అంచనాలు కూడా వేసినట్లు తెలిపారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తమ ఊరి రోడ్డు నిర్మాణం తొలి దశలోనే నిలిచిపోయిందని వాపోయారు. పాలకులు నిధులు మంజూరు చేసినా అధికారులలో ఏమాత్రం చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కనికరించి తమ ఊరికి ప్రధానంగా మూడు ఊళ్లను కలుపుతూ రోడ్డును నిర్మించాలన్నారు. కనీస సౌకర్యాలు కల్పించి అక్కడ మావంటి మనుషులు జీవిస్తున్నారని... మేము మనుషులమేనని... మేము జీవించేది ఒక గ్రామంలో నేనని... గుర్తించాలని చేతులు జోడించి గ్రామస్తులు ముక్తకంఠంతో వేడుకొన్నారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ విమర్శలు దారుణం

**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 10 :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, పటిష్టంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం చాలా దారుణమని గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు నవనాసి విష్ణు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, అభ్యర్థులకు పరీక్ష నిర్వహించిందని తెలిపారు.

అభ్యర్థులు ఎంతో కష్టపడి పరీక్షలు రాసి మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించారని, అలాంటి డీఎస్సీ ప్రక్రియను కూడా వైసీపీ రాజకీయంగా తప్పుపట్టడం సరికాదన్నారు. వైసీపీ ఎన్ని దీక్షలు, ఆందోళనలు చేసినా ప్రజల్లో విశ్వసనీయత లేదని విష్ణు అన్నారు.



## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- **కాకినాడ నగర కమిషనర్ సత్యనారాయణ**

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 10**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆదేశించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. వి. వి. సత్యనారాయణ పాల్గొని అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ అగ్రివెన్స్‌లో మొత్తం 9 మంది తమ అర్జీలను అందజేశారు. పబ్లిక్ హెల్త్ సంబంధించి 1 ,ఇంజినీరింగ్ విభాగానికి 1, రెవెన్యూ సంబంధించి 4,టౌన్ ప్లానింగ్కు 3, ,అర్జీలు అందాయి.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ప్రజా సమస్యలను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్ ఈ పి.వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ , మేనేజర్ శిరీష్ కుమార్ , ఉద్యానవన శాఖ ఏడి శ్రీనివాసరావు, టిపిఎస్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో దోమల నియంత్రణకు పటిష్ట చర్యలు

- జిల్లా వాసులు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా వర్షపు నీరు, మురికి నీరు
- నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 10**

దోమల నివారణ చర్యల్లో భాగంగా కాకినాడ కుళాయి చెరువులో గంబూసియా చేపల విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధుల నియంత్రణలో భాగంగా, కాకినాడలోని కుళాయి చెరువు పార్కు నందు సోమవారం గంబూజియా చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.అనిత ముఖ్య అతిథులుగా హాజరై, నేరుగా గంబూజియా చేప పిల్లలను నీటిలోకి వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గంబూజియా చేపలు నీటిలోని దోమల లార్వాలను తమ ప్రధాన ఆహారం గా తీసుకోవడం ద్వారా దోమల వృద్ధిని సమర్థ వంతంగా నియంత్రించడం లో ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు.జిల్లాలో దోమల నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా, ఎటువంటి ఉపయోగంలో లేని చెరువులు,పాత బావులు, శాశ్వత నీటి నిల్వ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదేశాలలో గంబూజియా చేప పిల్లలను వదిలే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా వర్షపు నీరు, వ్యర్థ నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. తద్వారా దోమల నియంత్రణలో ఆరోగ్య శాఖకు సంపూర్ణం గా సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.శాశ్వత మంచినీటి నిల్వలు, వినియోగంలో లేనిబావులు, చెరువులు,నీరు నిల్వ ఉండే వివిధ ప్రదేశాలలో ఈ గంబూసియా చేపలను విడుదల చేయడం వలన, దోమలు పెట్టే గుడ్లను ఇవి వెంటనే ఆహారంగా భుజిస్తాయన్నారు.దీనివల్ల దోమలు పుట్టకముందే, అనగా మొదటి దశలోనే దోమల సంతతి పూర్తిగా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక యాంటీ లార్వాల్ ఆపరేషన్ ను ప్రతి సంవత్సరం వర్షాకాలంలో దోమల ఉధృతిని తగ్గించడానికి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడానికి క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖాధికారి కే. కృష్ణారావు,జిల్లా లెప్రసీ, ఎయిడ్స్,క్షయ వ్యాధుల నివారణాధికారి డా. ఎస్. చలమయ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా కే.సుబ్బరాజు,జిల్లా మలేరియా అధికారి డి.హెచ్. ప్రత్యూష, ఎఫ్. ఆర్.టీ.సి. వైద్యాధికారి డా. ఎం.రవి, ఆర్.బి.యస్.కె. నోడల్ అధికారి డా వి.అరుణ, రామారావుపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. పి.జె.ఎస్. మౌనిక, మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళరేవులో ఉచిత వైద్య శిబిరం

- వైద్య శిబిరానికి వెల్లివెత్తిన జనం
- 500 మందికి వైద్య పరీక్షలు
- 100 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు



**తాళ్లరేవు (మనసులో మాట), ఆగష్టు 10:**

మండల కేంద్రమైన తాళ్లరేవులో క్రీమ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక సంతపేట సెంటర్లోని బాప్టిస్టు మందిరంలో క్రీమ్ సేవాసంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరావు, తాళ్లరేవు జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 500 మందికిపైగా రోగులు హాజరయ్యారు. పిఠాపురం సీఎంసీ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ అమృతలాల్ నేతృత్వంలో వైద్యులు శరత్చంద్ర, గునిపే ప్రకాష్, గండి ఆదినారాయణ తదితరులుచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. సుమారు వందమందికి ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా శస్త్ర చికిత్సలు అవసరమైన సుమారు 70 మందిని పిఠాపురం సీఎంసీ ఆస్పత్రికి తరలించి ఆపరేషన్లు ఉచితంగా చేయించనున్నట్లు సామ్యూల్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సామ్యూల్ సాగర్ మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల్లో నేత్ర సమస్యలు అధికంగా ఉండడంతోపాటు వృద్ధుల సౌకర్యార్థం ప్రతీయేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీయేటా సుమారు 70 నుంచి 80 మందికి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి చలపతి, బిళ్లకుర్తి శ్రీనివాస రెడ్డి, కట్టా ఆదినారాయణ. తాళ్లరేవు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు దడాల సాల్మన్ రాజు, జార్జి ముల్లర్ జాన్ ప్రసాద్, డబ్ల్యు ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడలో ఇక ఫ్లెక్సీ కనిపిస్తే చర్యలు తీసివేయండి

- అనధికార కట్టడాలు, డిజిటల్ డోర్ నంబర్లపై దృష్టి పెట్టండి
- కమిషనర్ సత్యనారాయణ సమీక్ష

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 10**

కాకినాడ నగర సుందరీకరణకు విఘాతం కలిగించే అనధికారిక ఫ్లెక్సీలు, పోస్టర్లు ఇకపై ఎక్కడా కనిపించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. వి.వి. సత్యనారాయణ టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు, మంత్రులు నగరానికి రానున్న నేపథ్యంలో కాకినాడను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరం లోని అనధికారిక ఫ్లెక్సీలు, పోస్టర్ల తొలగింపు, అనధికార కట్టడాలు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, ఆక్రమణలు, డిజిటల్ డోర్ నంబర్ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యటిస్తూ ఫ్లెక్సీలు, అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలకు డిజిటల్ డోర్ నంబర్లు కేటాయించకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో టీపీఎస్‌లు రామ్మోహన్, బాలసుబ్రహ్మణ్యం, సచివాలయ టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు



## కాపవరంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఇండియన్ క్రిస్టియన్ బ్లాక్ డే

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 10**




కాకినాడ రూరల్ కరప మండలం లోని కాపవరం గ్రామం లో సోమవారం అధ్యక్షుడు రెవ. డా. జె. పాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో రెవ. వై. జాన్ మందిరంలో ఇండియన్ క్రిస్టియన్ బ్లాక్ డే ఫెలోషిప్ జనరల్ బాడీ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్. ఐ. జాన్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలని,దళిత క్రైస్తవులకు న్యాయం జరగాలని పిలుపునిచ్చారు. అనంతరం మన భారతదేశ క్షేమము కొరకు దైవ సేవకులు అందరూ ప్రార్థనలు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రెవ.కె. ఆనంద బాబు, ట్రెజరర్ రెవ. ఎస్ జోసెఫ్ ప్రసాద్, మరియు ఫెలోషిప్ నాయకులు కమీటీ వారు కరప మండలంలో ఉన్న పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ సమరభేరి

- ద్వారంపూడి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 10**





డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆనందభారతి గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, వైఎస్సార్ బ్రిడ్జి డౌన్‌లోని దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ నిరంతర నిరసన దీక్షలు చేపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తును తొక్కేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోంది. నిరుద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకే ఈరోజు కాకినాడలో భారీ ర్యాలీ నిర్వహించాం అని స్పష్టం చేశారు. పదహారేళ్ళ ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలను రూపాయి అవినీతి మచ్చ లేకుండా పారదర్శకంగా భర్తీ చేశారని గుర్తు చేశారు. కానీ నేడు కేవలం 16 వేల ఉద్యోగాలు నియమకంలోనే తీవ్ర వివాదాలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయని మండిపడ్డారు. డీఎస్సీ నియమకల్లో జరిగిన అక్రమాలపై తక్షణం సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలి విచారణ పూర్తయ్యే వరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని నైతిక బాధ్యత వహించి సిబిఐ విచారణకు సిద్ధపడితేనే ప్రభుత్వం తమ నిజాయితీని నిరూపించుకున్నట్లు అవుతుందని స్పష్టం చేశారు.

మరోవైపు రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు కూడా కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఫీజు బకాయి చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన నియామకాలు జరగలేదని విమర్శించారు.

కేవలం కొన్ని తాత్కాలిక పత్రాలు చూపించి విద్యార్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, ఈ విఫల విధానాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో నిరుద్యోగి యువతకు ఇచ్చిన 3 నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని రెండేళ్లు గడుస్తున్నా దానిపై స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన నియామకాలు జరగలేదని విమర్శించారు. కేవలం కొన్ని తాత్కాలిక పత్రాలు చూపించి విద్యార్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, ఈ విఫల విధానాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్) వైసిపి పార్టీ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న విద్యాసాగర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ ఉదయ్, కిషోర్, కంపర బాబి, బల్ల సూరిబాబు, దీపక్, కరుణ, దుర్గాప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీఆర్‌ఏల తలపెట్టే ధర్నాకు అనుమతి కోరుతూ తాహసిల్దార్‌కు వినతి పత్రం

**అయినవిల్లి(మనసులో మాట) ఆగస్టు 10 :**

అయినవిల్లి మండలంలో వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న సిబ్బంది సోమవారం అయినవిల్లి తహసిల్దార్ విద్యాపతిని కలిసి ధర్నా వినతి పత్రాన్ని అందజేశారు. వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న వారికి కనీస పే స్కేల్ సౌకర్యం కల్పించాలంటూ, నామినీలుగా పనిచేస్తున్న విఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలని అలాగే అర్హత కలిగిన వీఆర్‌ఏలను పదోన్నతి కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారుకు అందజేసారు. అలాగే ఈనెల 17వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని వీఆర్‌ఏ ప్రెసిడెంట్ కనకరాజు తెలిపారు. అలాగే 17, 18, 19 తేదీల్లో విజయవాడ సిసిఎల్ బిల్డింగ్ వద్ద తలపట్టే ధర్నా చేస్తామన్నారు. ఈ ధర్నాకు తాహసిల్దార్ అనుమతి మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండలంలో పనిచేస్తున్న వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



## గోదావరి (వశిష్ట) నదిపై వంతెన పనులను పరిశీలించిన ఈఎన్ సి బాలునాయక్

- రూ. 71.43 కోట్లతో లంక గ్రామాల కల నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో పెరిగిన నిధులు: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అమలాపురం( మనసులోమాట ) ఆగస్టు 10:**

గోదావరి (వశిష్ట) నదిపై లంక గ్రామాల ప్రజల రవాణా కష్టాలను తీరుస్తూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఈఎన్‌సీ బి. బాలునాయక్ క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ నిధులతో చేపడుతున్న ఈ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... వచ్చే మార్చి నెల నాటికి వంతెన నిర్మాణాన్ని పూర్తిగా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ... పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ లంక గ్రామాలపై ప్రత్యేక అభిమానంతో ఈ వంతెన నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు. గతంలో ఉన్న రూ. 49.50 కోట్ల అంచనా వ్యయాన్ని, నిర్మాణంలో అవాంతరాలు రాకుండా రూ. 71.43 కోట్లకు సవరించి రివైజ్డ్ శాంక్షన్ అదనంగా రూ. 21 కోట్లు మంజూరు చేయడమే కాకుండా, బాక్స్ కల్వర్టుల నిర్మాణానికి ఆమోదం తెలిపారని వివరించారు. వంతెన పనులు ఎక్కడా ఆగకుండా నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎంకి లంక గ్రామాల ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు 6వ స్పాన్‌పై గిర్డర్లు ఏర్పాటు చేసే విధానం, దానికి



సంబంధించిన సాంకేతిక వివరాలను ఈఎన్‌సీ బాలునాయక్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలకు వివరించారు.

వంతెన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను వేగవంతం చేస్తున్న కాంట్రాక్టర్ P.P. రాజు, ఇంజనీరింగ్ అధికారులైన ఎస్‌ఈ రామకృష్ణారెడ్డి, ఈఈ సీతం నాయుడు, డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు, ఏఈలు సత్యనారాయణ, కొండలరావులను ఈఎన్‌సీ లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కావలసిన 36,000 క్యూబిక్ మీటర్ల మట్టి సేకరణపై జిల్లా కలెక్టర్‌తో సంప్రదింపులు జరిపామని, వరద ప్రవాహం తగ్గగానే మట్టి తోలే పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. లంక భూములు గోదావరి కోతకు గురికాకుండా నివారించడానికి "గ్రాయన్స్" నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడా సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్ పి బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 10**

కాకినాడ నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సంయుక్తంగా పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా వేడుకలకు సంబంధించి సభావేదిక, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాయుధ దళాల కవాతు (పరేడ్) ప్రదర్శన తీరుతెనులను పరిశీలించి.. వేడుకల





ఏర్పాట్ల కు సంబంధించి రెవెన్యూ,పోలీస్ ఇతర శాఖల అధికారులను అడిగి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆగస్టు 15న జిల్లా స్థాయిలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే వేడుకలను తిలకించడానికి విచ్చేసే సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం ,ఇబ్బందులు తలెత్తకుండా షామియానా, తాగునీరు సిట్టింగ్ అరేంజ్మెంట్ వంటి అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కాకినాడ కమిషనర్ ఎస్ వి వి సత్యనారాయణ,అధనపు ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ రెవెన్యూ అధికారి ఎస్.మల్లిబాబు, ఎస్పీ డీఎస్పీ ఎస్. సత్య నారాయణ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం

- కలెక్టర్ కె. దినేష్ కుమార్ చేత వన్ కే వాక్ ర్యాలీ ప్రారంభం
- ఆదివాసీ గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న ర్యాలీ

**రంపచోడవరం ( మనసులో మాట) ఆగస్టు 10**





పోలవరం జిల్లా రంపచోడవరం లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంపచోడవరం లో జిల్లా స్థాయి వేడుకలు సోమవారం ఉదయం ఘనంగాప్రారంభమయ్యాయి.స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకు నిర్వహించిన వన్ కే వాక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిశుభం నొక్వల్, ఓ ఎస్ డి జావలి, డి ఎఫ్ ఓ లు శివకుమార్ గంగల్, గనీకి రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పి అంబేద్కర్,ఆర్డీవో కె. స్వాతి , తదితర అధికారులు, ప్రజలు ,విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ సభా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం రాష్ట్ర ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మరియు ఇతర అధికారులు కలిసి గిరిజన జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వాల్మీకి చెందిన గొర్లె మాణిక్య రావు , కొండారెడ్డి కి చెందిన సార్ల మంగిరెడ్డి , కోయ దొర కు చెందిన కారం చిట్టెమ్మ , కోయ దొర వై. నాగేశ్వర రావు , మన్నం దొర కి చెందిన జి అప్పల రాజు, కొండ కాపు కి చెందిన వి సామయ్య , కొండ కమ్మారు కి చెందిన డా. తీగల ప్రభ తదితర నాయకులు పాల్గొన్నారు.



అనంతరం గిరిజన సంస్కృతి, విద్య, జీవనోపాధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌స్‌ను, మెడికల్ క్యాంపును, సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

క్రీడా కార్యక్రమాల్లో భాగంగా ఆర్చరీ పోటీలు, పురుషుల విభాగంలో టగ్ ఆఫ్ వార్, మహిళల విభాగంలో లెమన్ అండ్ స్పూన్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. వివిధ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, ఆరోగ్యం,ఉపాధి రంగాల్లో వారిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,వాటికి నిదర్శనంగా స్టాల్స్ ఏర్పాటు , సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. డిఆర్డిఏ,గిరిజన సంక్షేమ శాఖ, డ్వామా, ఐ సి డి ఎస్, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, హౌసింగ్, హెచ్ డీ ఎఫ్ సి బ్యాంకు తో పాటు వాల్మీకి, కొండ దొర, కోయ దొర, కొండ కాపు, మన్య దొర, కొండ కమ్మర, కొండా రెడ్డి తెగలకి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.ర్యాలీ సభా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం రాష్ట్ర ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మరియు ఇతర అధికారులు కలిసి గిరిజన జెండాను ఆవిష్కరించారు. అనంతరం గిరిజన సంస్కృతి, విద్య, జీవనోపాధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌స్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. క్రీడా కార్యక్రమాల్లో భాగంగా ఆర్చరీ పోటీలు, పురుషుల విభాగంలో టగ్ ఆఫ్ వార్, మహిళల విభాగంలో లెమన్ అండ్ స్పూన్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.



# ఉద్రిక్తంగా వైసీపీ ర్యాలీ



- అడ్డు కోవాలని పోలీసులు
- ముందుకు సాగేందుకు వైసీపీ శ్రేణులు
- క్షణక్షణం ఉత్కంఠ భరితం
- డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ తోట డిమాండ్

**మండపేట (మనసులో మాట) ఆగష్టు 10**

మెగా డీఎస్సీ2025 లో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని వైసీపీ తలపెట్టిన భారీ ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ర్యాలీకి అనుమతులు లేవంటూ ఆదివారం రాత్రే పోలీసులు వైసీపీ నేతలకు నోటీసులు అందజేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు ఆ పార్టీ నేతలకు నోటీసులు జారీ చేశారు. కాగా కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం ఉదయం భారీ ఎత్తున మండపేటలోని వైసీపీ కార్యాలయానికి నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. ఎమ్మెల్సీ తోట రాకపై సందిగ్ధత నెలకున్నప్పటికీ ఆయన కోసం పోలీసులు ఆరా తీస్తున్నారని ఆయన జాడ కోసం ఎక్కడున్నారని దానిపై పోలీసులు కంగారులో ఉన్నారంటూ పుకార్లు షికారులు చేసినా వాటిని పటాపంచలు చేస్తూ ఎమ్మెల్సీ తోట కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డులో ఉన్న విగ్రహాల జంక్షన్ వరకు పాదయాత్రకు బయలు దేరారు. ఈ మేరకు ర్యాలీకి బయలుదేరుతుండగా పోలీసులు అడ్డు చెప్పారు. రోప్ తో అడ్డుకోవాలని చూశారు. పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. పార్టీ శ్రేణులు ముందుకు కదలకుండా రోప్ తో అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా పార్టీ శ్రేణులు లెక్క చేయకుండా ముందుకు సాగారు. ఉద్రిక్త పరిస్థితుల నడుమ విగ్రహాల సెంటర్ కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు తోట త్రిమూర్తులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సీఐ దారం సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. సీఐ సురేష్ తోట త్రిమూర్తులు తో మాట్లాడుతుండగా ఆయన తాము నడుస్తుంటాం మీరు మాట్లాడుకోండి అనగానే వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. విగ్రహాల సెంటర్ కు చేరుకుని బాబా సాహెబ్ అంబేద్కర్ కు డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలని అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలని కోరుతూ మహనీయునికి వినతి పత్రం సమర్పించారు. చివరకు ఉద్రిక్త పరిస్థితుల నడుమ వైసీపీ శ్రేణులు విగ్రహాల జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అర్హులకు న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధిని ప్రజలు గుర్తించాలి; ఎమ్మెల్యే రాజప్ప

**సామర్లకోట (మనసులో మాట) ఆగష్టు 10:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సామర్లకోటలో 15వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే చినరాజప్ప ఇంటింటా కూటమి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల కోసం ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మేదర సామాజిక వర్గ ప్రజలతో కులవృత్తిపై మాట్లాడారు. పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు. అభివృద్ధి పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, కంటే బాబు కాపవరపు కుమార్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర గోలితి సత్యనారాయణ, కాళ్ల రవీంద్ర, సోమేశ్వరరావు మాస్టర్, అరుణవంశి, నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలి

- చైర్మన్ అడపా భరత్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి వినతి

**జగ్గంపేట (మనసులో మాట) ఆగష్టు 10:**

జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ అధ్యక్షతన సంఘ భవనంలో జరిగింది. సమావేశంలో రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. అనంతరం చైర్మన్ అడపా భరత్, పాలకవర్గ సభ్యులు రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. చైర్మన్ అడపా భరత్ ఎమ్మెల్యేకు సమర్పించిన ప్రధాన వినతులు: జగ్గంపేట మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తగిన నిధులు మంజూరు చేయాలి. మార్కెట్ యార్డ్ నిధులతో మెటల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. రైతుల సౌకర్యార్థం గోకవరం,



కిర్లంపూడి గ్రామాల్లో మార్కెట్ కమిటీ గోడౌన్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం ముక్కొల్లు, గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించాలి. ఆగస్టు 15న మార్కెట్ కమిటీ భవనంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ వినతులపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ సహకారంతో జగ్గంపేట మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేస్తామని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అడపా భరత్, వైస్ చైర్మన్ బొదిరెడ్డి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బోదిరెడ్ల సుబ్బారావు, పీలా మహేష్, గుమ్మళ్ల అనంతలక్ష్మి, సింగలూరి రామ్ దీపు, గమిని దుర్గాప్రసాద్, షేక్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ లో అవకతవకలు లేకుంటే కూటమి ప్రభుత్వం కి భయం ఎందుకు....?

- మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి....
- గృహ నిర్బంధం లో తీసుకున్న పోలీసులు...

**మండపేట (మనసులో మాట) ఆగష్టు 10**

డీఎస్సీ లో అక్రమాలు చోటు చేసుకోక పోతే ఈ కూటమి ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం ఆందోళన లో పాల్గొనేందుకు తర్వాణి పేట లోని తన ఇంటి నుంచి ఆమె బయలుదేరుతుండగా మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ ఆమె ను అడ్డుకున్నారు. బయటకు వెళ్ళొద్దని నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తుంటే అడ్డుకోవడంఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. డీఎస్సీలో ఎటువంటి అవినీతి జరగకపోతే ఈ ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని నిలదీ



శారు. శాంతియుతంగాబైక్ ర్యాలీ నిర్వహిస్తుంటే అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమని పేర్కొన్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తమ నాయకుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆదేశాలు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ డీఎస్సీ పై సిబిఐ ఎంక్వయిరీ వేయించి బాధితులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. అధికారం ఉందని పోలీసులతో తమని అణచివేయాలని చూస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పోలీసులను తమ తొత్తులుగా వాడుకుని ప్రశ్నించే గొంతుకు అణచివేసి అధికార మదంతో విర్రవీగుతున్నారని విమర్శించారు. ఈ దుర్మార్గపు చర్యలు సాగవన్నారు. ఈ సంఘటన తెలుసుకుని 24 వార్డ్ మాజీ కౌన్సిలర్ జొన్నపల్లి సత్తిబాబు విజయలక్ష్మి , షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అలీ ఖాన్ బాబా , మాజీ కౌన్సిలర్ మెండు మురళి భవాని వైసీపీ నాయకులు సాధనల శివ భగవాన్ రామోజీ కృష్ణ తదితరులు మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి గృహానికి చేరుకుని తమ మద్దతు ప్రకటించారు.

# అభివృద్ధి సంక్షేమం బాటలో కూటమి ప్రభుత్వం.

- గొల్లల గుంట లో ఇంటింటికి తెలుగుదేశం
- రచ్చబండలో ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట) ఆగష్టు 10 :**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో "సంక్షేమం అభివృద్ధి నమ్మకం" అనే నినాదంతో జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట నియోజకవర్గం నియోజకవర్గ అబ్జర్వర్, అమలాపురం రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా విశిష్ట అతిధిలు గా హాజరైన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రజలకు రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలు విని వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామంలో సిమెంట్ రోడ్లకు, గోశాలలకు రెండు కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి జరిగిందని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై చూపిస్తున్న చిత్తశుద్ధి వల్లే ఈరోజు ప్రతి గ్రామానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచితే చంద్రబాబు వచ్చాక ప్రతి పైసా ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, జీను మణిబాబు, కొత్త కొండబాబు,



చదరం చంటిబాబు, బస్వా చినబాబు, తిరుమల రాజు మురళి రాజు, పెనుమచ్చ పెద్ద మురళి రాజు, కలిదిండి శేఖర్ రాజు, చింతాకులు ఈశ్వరరావు, చిత్రపు బాబు, చింతాకుల రాజు, రాయుడు వీరబాబు, కొలుకులూరి కృష్ణంరాజు, గొల్లవిల్లి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థినులకు దోమలు తెరలు పంపిణీ




**శంఖవరం (మనసులో మాట) ఆగష్టు 10:**

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులకు శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు చేతుల మీదుగా దోమలు తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్ష కాలంలో వచ్చే సీజన్ వ్యాధులు ప్రబల కుండా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దోమల తెరలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలని దీని కోసం ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో శంఖవరం మండల వైద్యాధికారి శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అంటేనే అభివృద్ధి, సంక్షేమం.

- **ఎమ్మెల్యే సత్య ప్రభ**
- **సత్య ప్రభను, బాబిని సత్కరించిన కూటమి నాయకులు**

**శంఖవరం(మనసులో మాట), ఆగస్టు 10:**

టిడిపి అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రత్తిపాడుఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. సోమవారం నెల్లిపూడి గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ బాబి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధివైపునకు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ నెల్లిపూడి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా స్కూలు యూనిఫామ్స్, షూస్, బెల్టులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, మౌలిక వసతులు కల్పించడం కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని, విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని, బాగా చదువుకుని, విద్యార్థి మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభను, మేడిశెట్టి సూర్య కిరణ్ బాబీని స్థానిక జనసేన నాయకుడు, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఇరువురిని పూల మాలలతో, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బద్ది రామారావు, రవణ, రామకృష్ణ, వెన్న శివ, పర్వత సురేష్, ఈగల దేవుళ్ళు, సాధనాల లక్ష్మి బాబు, కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, గంటా బాలు దొర, బచ్చల గంగ, అధిక సంఖ్యలో కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని





- **ఈ నెల 10 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు "హర్ ఘర్ తిరంగా" ప్రత్యేక క్యాంపెయిన్**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 10**

చేతిలో జాతీయ జెండా మనసులో "అను నేను" అజెండా తో దేశాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్లో ని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు,ఎం పి డి ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా 80 వ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జాతి నిర్మాణం లో ప్రతి పౌరున్ని భాగస్వామ్యం చేసేలా హర్ ఘర్ తిరంగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తోందన్నారు.ఇందులో భాగంగా దేశాభివృద్ధికి అను నేను అజెండాతో సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కుని జాతి నిర్మాణంలో ప్రతీ ఒక్కరూభాగస్వామ్యులయ్యేలా ఒక సంకల్పం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని ఇందులో భాగంగా ఈ నెల 10 వ తేదీ నుండి 15 తేదీ వరకు ఒక చేతిలో జాతీయ జెండా మరొక చేతిలో నేను దేశం కోసం ఇది చేస్తాను అనే సంకల్పంతో తక్కువ నిడివి గల వీడియోను సోషల్ మీడియాలో వారి పేరుతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలు కూడా తమ వంతుగా జిల్లా, రాష్ట్రాభివృద్ధి కి సంకల్పాలను నిర్దేశించు కోవాలని కలెక్టర్ సూచించారు.

ఆగష్టు 13 వ తేదీ నుండి 15 వ తేదీ వరకూ "హర్ ఘర్ తిరంగా" ప్రత్యేక కాంపెయిన్ లో భాగంగా ప్రతి ఇంటి పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేలా ప్రజలందరికి అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. 14 వ తేదీన భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. 14,15 వ తేదీలలో అన్ని ప్రభుత్వ భవనాలు విద్యుత్ దీపాలంకరణ చేపట్టాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అన్ని సంబంధిత శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ముంపు బాధితుల భూసేకరణ లో మధ్యవర్తులు లేరు

- **అడ్డతీగల తాసిల్దార్ కే. తేజస్విని.**

**రంపచోడవరం( మనసులో మాట) ఆగస్టు 10**

పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలో జరిగే భూసేకరణ ప్రక్రియ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు విధివిధానాల ప్రకారం రెవెన్యూ శాఖ/ప్రభుత్వ అధికారులు నేరుగా నిర్వహిస్తున్నారని , భూసేకరణకు సంబంధించి ఎటువంటి మధ్యవర్తులు, ఏజెంట్లు, బ్రోకర్లు లేదా ప్రైవేట్ వ్యక్తులను ప్రభుత్వం నియమించలేదు అని అడ్డతీగల తాసిల్దార్ కే. తేజస్విని తెలిపారు.



భూసేకరణకు సంబంధించి పరిహారం ఇప్పించడం, భూముల వివరాల పరిశీలన, రికార్డుల ధృవీకరణ లేదా ఇతర ఏ విధమైన పనులు చేయిస్తామని చెప్పే మధ్యవర్తులకు ఎటువంటి నగదు చెల్లించవద్దని, వ్యక్తిగత పత్రాలను వారికి అందజేయవద్దని భూయజమానులు, రైతులకు తాసిల్దార్ తేజస్విని విజ్ఞప్తి చేశారు.

భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం అయినా అడ్డతీగల తహసీల్దార్ కార్యాలయంను నేరుగా సంప్రదించవచ్చని,

ప్రభుత్వం తరఫున అధికారిక సమాచారం మరియు ఉత్తర్వులకు సంబంధిత ప్రభుత్వ అధికారుల ద్వారానే జారీ చేయబడతాయి అని, కాబట్టి రెవెన్యూ శాఖకు తాము ప్రతినిధులమని చెప్పుకునే, అనధికార వ్యక్తుల మాటలను నమ్మవద్దని ,ప్రజలకు రైతులకు భూ యజమానులకు తాసిల్దార్ తేజస్విని విజ్ఞప్తి చేశారు.

**పేరుకే ఎకరానికి 12,50,000**

దక్కేది పది లక్షల మాత్రమే

కాగా రెవిన్యూ అధికారుల ప్రకటనలు ఇలా ఉండగా నిజమైన గిరిజన రైతులకు ఎకరానికి 12 లక్షల 50 వేలకు బదులు పది లక్షల మాత్రమే అందుతున్నాయని మిగతా రెండు లక్షల 50 వేలు మధ్యవర్తులు స్వాహా చేస్తున్నారని బాహాటంగానే భూమి ఇచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన గాడికి ఇదే దిక్కు అని తమలాంటి నిరక్షరాశులు అయిన గిరిజనులము ఏమి చేయగలమని వారు నిరాశ తో నిస్సహిత వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు రోజుగా లోతుగా పరిశీలన జరిపి డబ్బులు దక్కిన రైతులను విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయని భూముల అమ్మిన రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామితుల కానుక పంపిణీ కార్యక్రమం

**రౌతులపూడి(మనసులో మాట)ఆగష్టు 10 :**

మండలంలోని రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోళ్ల రాంబాబు ఆధ్వర్యంలో విద్యామిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాఠశాల చైర్మన్ షేక్ సలీం బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైల సాంబశివరావు హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పైల సాంబశివరావు మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉన్నాయని విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం



ఇస్తుందని సాంబశివరావు అన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని చైర్మన్ సలీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట

# స్పందనలో 296 అర్జీలు స్వీకరణ





- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగస్టు 10**

ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం చేసే దిశగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణం, ఆరోగ్యం, విద్య, విద్యుత్, రవాణా, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి, నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తోందని, ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు బాధ్యతతో స్పందించి పరిష్కారం అందించాలని సూచించారు. పెండింగ్ అర్జీలను నిరంతరం సమీక్షించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్, www.meekosam.ap.gov in ద్వారా ఆన్లైన్ లో అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. శాఖల వారీగా పరిశీలిస్తే, రెవెన్యూ క్లినిక్కు సంబంధించిన భూ, పట్టాదారు, వారసత్వం, ఆక్రమణలు తదితర అంశాల పై అత్యధికంగా 157 అర్జీలు అందాయి. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 48, హోం శాఖకు 30, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మత్స్య శాఖకు 21 అర్జీలు వచ్చాయి. వ్యవసాయ సహకార శాఖకు 5, ఇంధన శాఖకు 5, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు 3, పాఠశాల విద్య శాఖకు 3 అర్జీలు అందాయి. రవాణా రోడ్లు భవనాలు, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు, జలవనరులు, సామాజిక సంక్షేమం, వినియోగదారుల వ్యవహారాలు ఆహారపౌర సరఫరాల శాఖలకు చెరో 2 అర్జీలు వచ్చాయి. ఉన్నత విద్య, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, గృహ నిర్మాణం, మహిళా శిశు దివ్యాంగ వృద్ధుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, కార్మిక ఫ్యాక్టరీలు బాయిలర్లు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖలకు చెరో 1 అర్జీ చొప్పున అందింది. మొత్తం 289 ఆన్లైన్, 7 ఆఫ్లైన్ అర్జీలు కలిసి 296 అర్జీలు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్ కలెక్టరేట్కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## దొడ్డిదారిన డీఎస్సీలో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారు

**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు 10:**

ఈ మధ్యకాలంలో జరిగిన డీఎస్సీ లో మెరిట్ సాధించిన అభ్యర్థులకు కాకుండా, దొడ్డిదారిన డీఎస్సీ లో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. వైస్సార్సీపీ రాష్ట్ర పార్టీ పిలువు మేరకు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ చేసి సోమవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. రంపచోడవరంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వి.ఆర్.పురం మండల వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నార లోకేష్ రజిమానా చెయ్యాలని, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి డిమాండ్



చేసారు. అర్హత తో సంబంధం లేకుండా స్పోర్ట్స్ కోటాలో అర్హత సాధించిన వారికీ, దొడ్డిదారిన ఉద్యోగాలు ఇచ్చారని అభ్యర్థులు వాపోతున్నారని ఆమె అన్నారు. డీఎస్సీ అవకతవకలు జరిగాయాని దీని వ్యవహారం సిబిఐ కి అప్పచెప్పి ఎంక్వయిరీ చేపించాలి అన్నారు. రంపచోడవరంలో జరిగిన కార్యక్రమానికి వి.ఆర్. పురం మండలం నుంచి వైస్సార్సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్.టి.ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, వైస్ మండల ప్రెసిడెంట్ వడ్డాణపు రాజారావు, కార్యకర్తలు జొన్నాడ నాగేశ్వరావు, కడుపు సాయి, కోసూరి మల్లికార్జున్, రాము తదితరులు పాల్గొన్నరు.

## కొబ్బరి చెట్ల ఆదాయాన్ని కాజేస్తున్నారని ఫిర్యాదుచేసిన పట్టించుకోని అధికారులు...!

- **కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన మేకల కృష్ణ ..**

**శంఖవరం(మనసులో మాట) ఆగస్టు 10:**

శంఖవరం లోని గ్రామపంచాయతీకి చెందిన కొబ్బరి చెట్ల నుండి వచ్చే ఆదాయం గత కొన్ని సంవత్సరాలుగా శంకవరం గ్రామపంచాయతీకి జమ కావడం లేదని, వచ్చే ఆదాయాన్ని కొంతమంది అక్రమార్కులు పంచుకు తింటున్నారని సామాజిక కార్యకర్త, శంకవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు మేకల కృష్ణ సోమవారం కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ శంకవరం లోని గ్రామపంచాయతీకి చెందిన 124/3 సర్వే నెంబర్ లో 56 కొబ్బరి చెట్లు ఉన్నాయన్నారు. కొబ్బరి చెట్లు నుండి వచ్చే ఆదాయం 1989వ సంవత్సరం నుండి నేటి వరకు పంచాయతీకి జమ కాలేదని అన్నారు. దీనిపై శంఖవరం మండల అధికారులైన ఎంపీడీవో, తహసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, శంకవరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి స్వయంగాను, రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసి సుమారు 60 రోజులు అయిన మండల అధికారులు పట్టించుకోలేదని అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. అధికారులు ఇంకా వైసీపీ పాలన మత్తులోనే ఉండి అక్రమార్కులు, పెత్తందారులు చెప్పిన ప్రకారం నడుసుకుంటున్నారని విమర్శించారు. దీనిపైమండల అధికారులు స్పందించకపోవడంతో సోమవారం కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు స్పందించి పంచాయతీకి చెందిన కొబ్బరి తోటను బహిరంగ వేలం నిర్వహించి వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమ అయ్యేలా చూడాలని మేకల కృష్ణ, బొమ్మిడి చిట్టిబాబు కోరారు.



## ఘనంగా 52 ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**రౌతులపూడి(మనసులో మాట)ఆగష్టు 10:**

మండలంలోని రౌతులపూడి గ్రామంలో ఎం ఆర్ సి వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఉపాధ్యాయుడు బీర తాతబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పథకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల యుటిఎఫ్ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కార్మి



కుల సమస్యల కోసం ఏర్పాటుచేసిన ఈ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎంతో బలమైన శక్తిగా ఎదిగిందని శాసనమండలిలో మన గలాన్ని వినిపించేందుకు ఎమ్మెల్సీ ని కూడా మన యుటిఎఫ్ ద్వారానే పంపించడం దీనికి నిదర్శనమని హరిబాబు అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఎంతోమంది ఉపాధ్యాయుల త్యాగబలిటీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని ఉపాధ్యాయులు కార్మికులు సమస్యలను బలంగా వినిపించడమే దీని యొక్క లక్ష్యం అని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై లేనిపోని అపోహలు...



- **ఎమ్మెల్యే వేగుళ్ళ...**

**మండపేట (మనసులో మాట) ఆగస్టు 10**

డీఎస్సీ పై లేనిపోని అపోహలు జగన్ సృష్టిస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా, అభివృద్ధి పథంలో పయనిస్తుంటే అది చూడలేని ప్రతిపక్ష నేత జగన్ డీఎస్సీ పై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండిపడ్డారు. నిరుద్యోగులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే రిలే నిరాహార దీక్షల పేరుతో నాటకాలాడుతున్నారని విమర్శించారు. "రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం" ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయవరం మండలం, చెల్లూరు గ్రామంలో కూటమి నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి, ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.1.19 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రారంభించారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళకు కూటమి శ్రేణులు సన్నాయి మేళాలు, తీన్మార్, గారడీలు, డీజేల హోరునడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా, అభివృద్ధి పథంలో పయనిస్తుంటే చూసి ఓర్వలేక వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ డిఎస్సీపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులను తప్పుదోవ పట్టించేందుకు రిలే నిరాహార దీక్షల నాటకమాడుతున్నారని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో అన్యాయం జరిగిందని ఒక్క అభ్యర్థి కూడా కోర్టుకు వెళ్లలేదని, ఈ అంశంపై హైకోర్టు కూడా వైఎస్సార్‌సీపీ నేతలకు గట్టిగా బుద్ధి చెప్పిందని గుర్తుచేశారు. హైదరాబాద్ క్యాంప్ లో ఉన్న తాను అక్కడి నుండి ఒక ప్రెస్ నోట్ విడుదల చేసి విమర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు చేసిన నిరాహార దీక్షలో కూర్చున్న వారిలో డీఎస్సీ పరీక్ష రాసిన వారు ఒక్కరైనా ఉన్నారా? మండపేట నియోజకవర్గంలో ఎంతమంది డీఎస్సీ రాశారో, ఎంతమంది అర్హత సాధించారో తెలుసా సమాధానం చెప్పమంటే ఆ పార్టీ నేతలు చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కూటమి హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనులకు ఏ ఎస్ డి ఎస్ నిత్యావసరాల కిట్లు పంపిణీ

**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు10;**

మండలంలోని గుర్రంపేట గ్రామంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా చేసుకున్న రోడ్డు మరమ్మతులు, పరిసరాలు శుభ్రతలుకు మెచ్చి, వారికి అండగా ఏ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో గూంజ్ సహకారం తో 200 మందికి కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుడు చల్ల మధుసూదన్ రావు చేతుల మీదుగా కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదానం ద్వారా ఊరు శుభ్రపరచుకోవడం, అదేవిధంగా రాత్రి పగలు మన ఊరికి చేరుకునే రహదారిని ఇరువైపులా శ్రమదానంతో రోడ్డును క్లీన్ గా చేసుకోవడం మంచి విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ క్లస్టర్ కోఆర్డినేటర్ కోవాసి ప్రసాదు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి నేరపట్టి, ఎన్ ఎఫ్ కోఆర్డినేటర్ గొర్రె ముత్యాలరావు, ప్రోగ్రాం మేనేజర్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు

# తణుకులో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

**తణుకు, (మనసులో మాట), ఆగష్టు 10:**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు.

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్షిప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తణుకు మున్సిపల్ మాజీ చైర్మన్ పరిమి వెంకన్న బాబు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ఛాంపియన్షిప్లు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మార్గం:

కార్యక్రమంలో భాగంగా తణుకు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ కే.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, క్రీడాకారులకు ఇదొక సువర్ణావకాశం అని పేర్కొన్నారు. ఈ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరిచి, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న విజేతలు విజయవాడ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్



పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోరాడాలని ఆయన ఆకాంక్షించారు.

**ఉత్సాహంగా సాగిన క్రీడా ఈవెంట్లు:**

ప్రారంభోత్సవం అనంతరం మైదానంలో పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో మొదలయ్యాయి. క్రీడల్లో అత్యంత ఆకర్షణీయమైన 100 మీటర్ల పరుగు పందెం (స్ప్రింట్) పోటీలను తణుకు జనసేన పార్టీ నాయకులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా, క్రీడాకారుల శారీరక బలానికి పరీక్షగా నిలిచే షాట్పుట్ పోటీలను నరసాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి డి. మురళీ సత్యనారాయణ బంతిని విసిరి లాంఛనంగా ప్రారంభించి, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ క్రీడా మహోత్సవంలో తణుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. శ్రీనివాసరావు పర్యవేక్షక బాధ్యతలు వహించగా, వీరితో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి. కృష్ణచంద్రరావు, ఈ పోటీల ముఖ్య సమన్వయకర్త (కోఆర్డినేటర్) సంకు సూర్యనారాయణ సాంకేతిక ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన కూటమి నాయకులు,తాతపూడి మారుతీరావు , మల్లిన రాధాకృష్ణ , అబ్బదాసరి లాజర్ తమ సంఘీభావాన్ని ప్రకటించగా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని క్రీడాకారులను చప్పట్లతో ప్రోత్సహించారు.

# స్వర్ణకార, వడ్రంగి కుల వృత్తుల సంక్షేమం కోసం కృషి...

- **నక్కా చిట్టిబాబు...**

**మండపేట (మనసులో మాట) ఆగష్టు 10**

స్వర్ణకార, వడ్రంగి కుల వృత్తుల సంక్షేమం కోసం కృషి చేస్తామని విశ్వబ్రాహ్మణ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్టీరింగ్ కమిటీ చైర్మన్, తణుకు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నక్క చిట్టిబాబు పేర్కొన్నారు. మండపేట టౌన్ హాల్ రోడ్ జంక్షన్ లోని శ్రీ కామాక్షి కల్యాణ మండపంలో మండపేట నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వీరమల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశం తూర్పుగోదావరి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలో భాగంగా కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట మూడు మండలాల విశ్వబ్రాహ్మణులతో నిర్వహించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టీరింగ్ కమిటీ చైర్మన్, తణుకు టీడీపీ పరిశీలకులు నక్క చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు గుంటముక్కల రాజు, జేసీ ప్రసాద్, అనుపోజు వెంకటరమణ, వేముల శ్రీరామమూర్తి,



విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్, గొడి సుబ్రహ్మణ్యం తదితరులు ముఖ్య అతిథులు గా విచ్చేశారు.ఈ సందర్భంగా నక్క చిట్టిబాబు మాట్లాడుతూ, మూడు మండలాల నుండి కొత్త కమిటీ సభ్యుల పేర్లను సేకరిస్తున్నామని తెలిపారు. విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పెంటర్లు, స్వర్ణకారులకు ఎలాంటి సమస్య వచ్చినా సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంపోలు పాల్ రాజ్, కోటిపల్లి కృష్ణమాచార్యులు, భవిరి సత్యనారాయణ, ముల్లేటి సత్తిబాబు, కనితి ఆచారి సహా పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా పోలేరమ్మ పండగ వేడుకలు,

**పి గన్నవరం ఆగష్టు 10 (మనసులోమాట )**

నగరం గ్రామంలో పోలేరమ్మ పండుగ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రముఖ ఆధ్యాత్మిక భక్తు రాలు. విప్పర్తి ఓం శ్రీ బాల రాజ్య వెంకట లక్ష్మి .బోనం శాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముందుగా అమ్మవారి నీ ప్రత్యేక అలంకరణలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు మొక్కు బడులు చెల్లించుకున్నారు పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ బద్ధంగా అలంకరించిన బోనాలు పోలేరమ్మ ఘంటాలను తలపై మోసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మేళ తాళాలతో మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన ఊరోగింపు భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలు పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని తల్లిని వేడుకున్నారు వేడుకల్లో గ్రామంలోని మహిళలు యువత చిన్నారులు పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది గ్రామ పెద్దలు నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు.



# భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రిఫార్మ్స్







- **వచ్చే ఏడు నెలల్లో 68.64 లక్షల పాస్ పుస్తకాల జారీ**
- **ఇప్పటి వరకు 32.32 లక్షల పుస్తకాలు రైతులకు అందజేత**
- **పట్టాదారు పాస్ పుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం**
- **పాత భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు శ్రీకారం**
- **డీఎస్సీపై టీచర్లు తిరగబడినా వైసీపీకి బుద్ధిరాలేదు,**
- **పోలవరం, భోగాపురం, అమరావతి అన్నీ తామే చేశామని చెప్పకోవడం విడ్డూరం:**

**కైకలూరు, ఆగస్టు 10(మనసులో మాట)**

గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూ రికార్డులను ప్రక్షాళన చేసి, రైతులు, భూ యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రెవెన్యూ రిఫార్మ్స్-2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో భూ వివాదాలను తగ్గించి, భూముల లావాదేవీలను సులభతరం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తామని వెల్లడించారు.

కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఇకేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని సీఎం అందజేశారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్లు రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం రైతులు, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. గత పాలనలో భూ రికార్డులు అస్తవ్యస్తంగా మారాయని ఆరోపించారు. 2019-24 మధ్య అనేక భూములను వివాదాస్పదం చేశారని, తమకు నచ్చని వ్యక్తుల భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22ఏ జాబితాలో చేర్చడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు.

**భూ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడికి వెళ్లినా పెద్ద సంఖ్యలో భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని సీఎం తెలిపారు. అప్పుడే భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నిర్ణయించుకున్నామని, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గతంలో ప్రజల సమస్యలను పట్టించుకోని పాలకులకు ప్రజలు కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని వ్యాఖ్యానించారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు గతంలో కేటాయించిన భూములను 22ఏ జాబితాలో పెట్టడంతో వాటిని పరిష్కరించి పట్టాలు ఇచ్చామని చెప్పారు. 'మీ భూమి-మీ హక్కు' అనే భావనతో భూమిపై ఇతరులు పెత్తనం చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

**పాస్ పుస్తకాలకు సాంకేతిక భద్రత:**

పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. కరెన్సీ నోట్లకు ఉన్న భద్రతా ప్రమాణాల తరహాలో పాస్ పుస్తకాలకు కూడా పలు రక్షణ ఫీచర్లను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించామని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పాటు ఇతర సాంకేతిక భద్రతా ఫీచర్లను కూడా అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

ఇప్పటి వరకు 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులు, భూ యజమానులకు అందించామని చెప్పారు. వచ్చే ఏడు నెలల్లో రాష్ట్రంలోని 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలను జారీ చేయనున్నట్లు ప్రకటించారు.

**రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనం:**

ఇప్పటి వరకు సుమారు 41 వేల ఎకరాల భూ సమస్యలను పరిష్కరించామని, దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్రమలు, ప్రజలకు ప్రయోజనం కలిగిందని సీఎం తెలిపారు. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశామన్నారు. ప్రతి రైతుకు, భూ యజమానికి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకం అందించే వరకు ప్రభుత్వం విశ్రమించదని స్పష్టం చేశారు. భూమి తమదే అయినప్పటికీ వివిధ రకాల సమస్యల కారణంగా రైతులు, భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ తదితర పాత భూ రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. లింక్ డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి, ధ్రువీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నామన్నారు.

ఇప్పటి వరకు 9 లక్షల మందికి ఆటో మ్యూటేషన్ సౌకర్యం కల్పించామని సీఎం తెలిపారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించి, ఇకేవైసీ పూర్తి చేసిన తర్వాత రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గ్రామసభల ద్వారా పూర్తి పారదర్శకతతో పుస్తకాల పంపిణీ చేపడుతున్నామన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తే వివాదాలు తగ్గి, భూ లావాదేవీలు పెరుగుతాయని సీఎం పేర్కొన్నారు. ఐటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేసి ప్రజలకు పౌర సేవలను మరింత సులభతరం చేస్తున్నామని తెలిపారు.

**కైకలూరుకు రూ.36 కోట్లతో తాగునీటి పథకం:**

కొల్లేరు ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.36 కోట్లను కైకలూరుకు మంజూరు చేశామని చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో తరచూ మరమ్మతులకు గురయ్యే రహదారులకు శాశ్వత పరిష్కారం చూపేలా సిమెంట్ రోడ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

గత పాలనలో రోడ్లపై గుంతల గురించి ప్రశ్నిస్తే 'బటన్ నొక్కాం' అంటూ సమాధానం ఇచ్చేవారని విమర్శించారు. గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని క్రమంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని అన్నారు.

2019-24 మధ్య రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం ఆక్వా రంగంపై ప్రభావం చూపుతోందని సీఎం తెలిపారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తోందన్నారు. దీనివల్ల ప్రభుత్వంపై రూ.1,150 కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ దేశానికి ఆదాయం తీసుకొచ్చే ఆక్వా రైతుల కోసం ప్రభుత్వం ఈ భారాన్ని భరిస్తోందని చెప్పారు. నాన్ ఆక్వా జోన్‌లోని మరో 12,500 మంది రైతులకు కూడా సబ్సిడీ విద్యుత్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

**'గొడ్డలి పార్టీ'పై సీఎం తీవ్ర విమర్శలు:**

ఈ సందర్భంగా వైసీపీపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పరామర్శల పేరుతో ఆ పార్టీ నాయకులు నానాయాగీ చేస్తున్నారని ఆరోపించారు. నక్సల్స్ తనపై క్లైమోర్ మైన్లు పేల్చినా ప్రజల కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు.

రాయలసీమలో ఫ్యాక్షన్, హైదరాబాద్‌లో మత విద్వేషాలను సమర్థంగా నియంత్రించిన తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగి సంపద పెరిగిందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో గంజాయి, రౌడీ బ్యాచ్‌ల కారణంగా అరాచకాలు పెరిగాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి పంటను నిర్మూలించామని తెలిపారు.

దేవరపల్లి వద్ద పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్లిన సమయంలో వైసీపీ నేతలు నానాయాగీ చేశారని సీఎం విమర్శించారు. రోడ్లపై ప్రమాదకరంగా మోటారు సైకిళ్లతో సర్కస్ చేస్తూ ప్రజలను భయపెట్టారని, రైతుల పొగాకును తొక్కారని ఆరోపించారు. పొగాకు రైతులకు కిలోకు రూ.10 సబ్సిడీతో పాటు బ్యారన్‌కు రూ.50 వేల రుణం అందించేలా కేంద్రంతో మాట్లాడామని తెలిపారు.

తమ పార్టీకి చెందిన వారు తప్పు చేసినా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. గుంటూరులో ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలపై టీడీపీ నేతను సస్పెండ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. శ్రీకాకుళంలో మాజీ మంత్రి కుమారుడి బైక్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనను ప్రస్తావిస్తూ వైసీపీ అధ్యక్షుడిపై విమర్శలు చేశారు.

**డీఎస్సీపై వైసీపీకి బుద్ధిరాలేదు:**

మెగా డీఎస్సీ ద్వారా 15 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే, దానిపై వైసీపీ లేనిపోని ఆరోపణలు చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పూర్తి మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన యువతను కించపరిచేలా ఆ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీక్ అయితే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం అర్థరహితమన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులే రోడ్లపైకి వచ్చి నిరసన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద వైసీపీకి వ్యతిరేకంగా టీచర్లు ఆందోళన చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ వైసీపీకి బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు.

రౌడీ, గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరించారు. ఎవరు ప్రజలకు ఇబ్బంది కలిగించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**పోలవరం, అమరావతి, భోగాపురంపై విమర్శలు:**

రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి ప్రాజెక్టును తామే నిర్మించామని వైసీపీ నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని చంద్రబాబు అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తే అదీ తానే కట్టానంటారని, పోలవరం పూర్తయినా తానే చేశానంటారని, అమరావతి నిర్మించినా తానే చేశానంటారని విమర్శించారు.

ప్రభుత్వం అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందిస్తుంటే వైసీపీ అధ్యక్షుడు విధ్వంసం చేసి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు.



మనసులో మాట




# వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి అత్యంత విషాదకరం

(మొదటిపేజీ తరువాయి)



సమయంలో బాధిత కుటుంబానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు .ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రియాంక మృతి చెందిందనే వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను అని అన్నారు. ఆమె బ్రతుకుతాది అని ఎక్కడో ఒక చిన్న ఆశ ఉన్నప్పటికీ ఆమెను కాపాడుకోలేకపోవడం ఎంతో బాధాకరం అన్నారు . భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాల్సిన ఒక యువ వైద్య విద్యార్థిని ఇలా ప్రాణాలు కోల్పోవడం సమాజానికే తీరని లోటు అని ఎం పి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రియాంక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం లేదా ఏ రూపంలోనైనా ఈ ఘటనకు కారణమైన నిందితులను చట్టం ముందుకు తీసుకువచ్చి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అవసరమైన చర్యలు చేపట్టారని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని విడిచిపెట్టబోమని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేశారు. అలాగే ప్రియాంక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. మెడికో విద్యార్థి ప్రియాంక మృతి పట్ల మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇప్పటి వరకు ఐదుసార్లు వైద్య ఖర్చులతో పాటు 20 లక్షల రూపాయలు పరిహారం ప్రకటించారని తెలిపారు .

కేసు విచారణ వేగవంతం చేసి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.సికింద్రాబాద్ లో చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం కి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి చెందడం పట్ల రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించి ఈ కేసుని పరిష్కరించ డానికి కృషి చేస్తున్నమన్నారని ఈ సందర్భంగా తెలిపారు. నిర్లక్ష్యంతో నిండి ప్రాణాన్ని బలి తీసుకున్న బాధ్యులు ఎవరిని విడిచి పెట్టేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాజమండ్రిలో మెడికో విద్యార్థి ప్రియాంక మృతి పట్ల మంత్రి నిమ్మల రామా నాయుడు తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి తనను కలిసివేసిందన్నారు.ప్రియాంక మృతి కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని వారిని జైలుకు పంపడం కూడా జరిగిందన్నారు. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# 'వెల్ఫేర్' టోకరా

(మొదటిపేజీ తరువాయి)

అనువైన లే అవుట్, 100% క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్, వాచ్ మెన్ పర్యవేక్షణ, పార్క్ అభివృద్ధి అంటూ ప్రచారాన్ని హోరెత్తించి "వెల్ఫేర్ టౌన్ షిప్ నాయుడుపేట" పేరుతో "వెల్ఫేర్" గ్రూపు ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ లే అవుట్ తీరు తెన్నులను ఒకసారి పరిశీలిస్తే అనేక అవకతవకలు సుస్పష్టం అవుతున్నాయి. నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం తుమ్మూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 31పి, 33పి, 34పి, 35పి, 36పిలలో సుమారు 20ఎకరాలలో వెల్ఫేర్ టౌన్ షిప్ ఏర్పాటు చేశారు. ఈ లే అవుట్ కు ఒకవైపు చెన్నై కోల్ కత్తా జాతీయరహదారి, వేరొక వైపు రైల్వే ట్రాక్, మరోవైపు సాగునీటి అవసరాలకు ఉపయోగించే చెరువు ఉన్నాయి. ఈ లే అవుట్ వేసే ముందు ఖచ్చితంగా ఎన్.హెచ్. అథారిటీ నుండి అనుమతి తీసుకోవాలి. మూడు వైపులా బఫర్ జోన్స్ విడిచిపెట్టాలి. డిటిసిపి అనుమతి పొందకుండా లే అవుట్ వేశారు. బ్రోచర్లో పేర్కొన్న విధంగా లే అవుట్ లో ఎటువంటి అభివృద్ధి పనులూ చేపట్టలేదు. కనీసం రోడ్లు, కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ లే అవుట్ లో ప్లాట్లకు కూడా అసంబద్ధమైన ధరలు నిర్ణయించి, ఏజెంట్లకు బలవంతాన అంటగడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వెంచర్లో ప్లాట్లు తీసుకున్నవారు వాటిని ఉంచుకోలేక, అమ్ముకోలేక అగచాట్లకు గురవుతున్నారు. ఎటువంటి అభివృద్ధికీ నోచుకోని ఆ ప్లాట్లు మాకొద్దని ఖాతాదారులు ఏజెంట్ల మొఖానే చెప్పేస్తుండటం, యాజమాన్యం కట్టిన డబ్బులు ఇవ్వలేమని ప్లాట్లు తీసుకోవాలని ఒత్తిడి చేస్తుండటం వల్ల ఏజెంట్ల పరిస్థితి "అడకత్తెరలో పోకచెక్కలా" తయారైందని లబోదిబోమంటున్నారు. బయట వ్యక్తులకు ప్లాట్లు అమ్ముకునేందుకు ఏజెంట్లు ప్రయత్నిస్తున్నా అవి సగం ధరకు కూడా అమ్ముడుపోక పోతుండటంతో ఏజెంట్లు అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ లేఅవుట్ పై తక్షణమే రెరా, నుడా, ప్రభుత్వం దర్యాప్తు నిర్వహించాలని, తమకు న్యాయం చేయాలని ఏజెంట్లు, ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.




# ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 10

సోమవారం స్థానిక కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ నందు ఎయిడ్స్ నియంత్రణ చర్యల్లో భాగంగా రూపొందించిన ప్రచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డి ఎం, హెచ్ ఓ. కె అనిత ఎయిడ్స్ నియంత్రణ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా లో ఘనంగా "ఇంటె న్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపె యిన్" ప్రారంభం కానున్న దన్నారు. ఈనెల 12వ తేదీ నుండి విస్తృత ప్రచారం 45 రోజులు పాటు జరుగుతుందన్నారు. మొబైల్ వాహనంలో ఎల్.ఈ.డి స్క్రీన్ను ఐఇసి ప్రచార కార్యక్రమాలు ఇంటింటి సర్వే కార్యక్రమాలు జరుగుతాయన్నారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ద్వారా కాకినాడ జిల్లాలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ నివారణ నియంత్రణ సేవలపై ప్రజలలో విస్తృత అవ గాహన కల్పించేందుకై ఐ.ఇ.సి క్యాంపెయిన్ నిర్వ హిస్తున్నట్లు తెలిపా రు.2009 సంవత్సరం నుండి రాష్ట్ర ఎయిడ్స్ నియం త్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో డిషా సంస్థ సేవలు నిరంతరం కొనసాగుతు న్నాయని తెలిపారు. హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఐ.సి.టి.సి కేంద్రాల ద్వారా ఉచిత పరీక్షలు, గర్భిణీలకు ప్రత్యేక స్క్రీనింగ్,సుఖ వ్యాధి చికిత్సలు,టి.బి అనుసంధానం బాధితులకు జీవితకాల ఉచిత ఏ.ఆర్.టి (ఆర్ట్) మందులతో పాటు పింఛన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రక్త నిల్వ కేంద్రాల పర్యవేక్షణ, జైళ్లలో ఖైదీలకు పరీక్షలు, ప్రమాదకర ప్రవర్తన కలిగిన వర్గాలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన కల్పిస్తున్నా మని పేర్కొన్నారు.ప్రచార కార్యక్రమాలలో భాగంగా చేపట్టనున్న 300 గ్రామాలలో అవగాహన సదస్సు లు ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.471 ఉన్నత పాఠశాలల్లో 107 జూనియర్ కళాశాలల్లో రెడ్ రిబ్బన్ క్లబ్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తారన్నారు. ప్రజలను ఆకట్టుకునేలా 22 వీధి నాటికలు కళాజాత ప్రదర్శ నలు, 9,000 ఇళ్లలో ఇంటింటి ప్రచారం, మార్కెట్లు, మాల్స్‌లో ప్రత్యేక సమాచారప్రసారాలు, యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో 5 కిలోమీటర్ల 'రెడ్ రన్' మారథాన్,జిల్లా స్థాయి క్విజ్ పోటీలు (విజేతలకు నగదు బహుమతులు, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక) ప్రజలకు నేరుగా అవగాహన కల్పిం చేందుకు 5 ప్రత్యేక వైద్య శిబిరాలు మరియు 45,000 రిస్క్ అసెస్‌మెంట్ సర్వేలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు యువత, విద్యార్థులు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ కె.అనిత, జిల్లా కుష్టు వ్యాధి,ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్ చలమయ్య, జిల్లా వైద్యశాల సమన్వయ అధికారి డాక్టర్ రమేష్, వైద్య సిబ్బంది రామరాజు తదితరులు పాల్గొన్నారు

